1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 2 సంచిక : 243 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 02 ఆగస్టు 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 243 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 02 August 2025 PAGES : 8 PRICE : 3/-



## చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 01)**

దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని గూడెం చెరువులో చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు సీఎం పింఛను అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో వెళ్లారు. అక్కడ నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొడతారా?

“మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు దిగుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురించి ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొట్టేలా వ్యవహరించిన వ్యక్తి జగన్. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలి. నాయకుడే రెచ్చగొడితే ఇక కిందిస్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు. సాక్షి పత్రికలో వచ్చిందని నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లే.

**ఆటోలో వెళ్తున్న సీఎం చంద్రబాబు**

**స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు అభివృద్ధి**

కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. -మిగతా 2లో

## ప్రభుత్వ పథకాల్లో వాళ్ల పేర్లు, ఫొటోలు వాడొద్దు మద్రాస్ హైకోర్టు



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 01)**

పథకాల్లో వాడే పేర్ల విషయంలో తమిళనాడు ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కొత్తగా తీసుకువచ్చే ప్రజా సంక్షేమ పథకాల్లో జీవించి ఉన్న నేతల పేర్లు వాడొద్దని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అలాగే వాటి గురించి ప్రచారం చేసేటప్పుడు మాజీ ముఖ్యమంత్రుల చిహ్నాలు, డీఎంకే పార్టీ గుర్తులు, జెండాను ఉపయోగించకుండా నిషేధించింది. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

అన్నాడీఎంకే పార్టీ నేత, రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై మద్రాస్ హైకోర్టులో తాజాగా విచారణ జరిగింది. పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోన్న ప్రచార కార్యక్రమంలో ముఖ్యమంత్రి స్టాలిన్ పేరును ఉపయోగించడాన్ని షణ్ముగం సవాల్ చేశారు. ఈ అంశంపై తాము ఇచ్చిన ఉత్తర్వులు ఏ ప్రభుత్వ పథకం ఆవిష్కరణ, అమలుకు అడ్డంకి కాబోదని న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే ఈ వ్యాజ్యంపై రాష్ట్ర ప్రభుత్వం, డీఎంకే పార్టీ తమ స్పందనలు తెలియజేయాలని ఆదేశాలు ఇచ్చింది.

## ఎలాంటి ప్రతీకార చర్యలు ఉండవు.. ట్రంప్ సుంకాలపై భారత్..



**(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఆగస్టు 01)**

భారత్ మిత్ర దేశమంటూనే.. 25శాతం సుంకంతో పాటు పెనాల్టీలు కూడా విధించారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఈ టారిఫ్‌ల మోతకు భారత్ ప్రతీకారం తీర్చుకుంటుందనే ఊహాగానాలను అధికార వర్గాలు కొట్టిపడేశాయి. ఇరుదేశాల ప్రయోజనాలకు అనుగుణంగా జరిగే చర్చల్లో నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది. ట్రంప్ సుంకాలపై భారత్ ఎలాంటి ప్రతీకార చర్యలు తీసుకోదని అధికార వర్గాలు స్పష్టంచేశాయి. మౌనమే సరైన సమాధానమని.. ఏదైనా చర్చల ద్వారానే పరిష్కరిస్తామని తెలిపాయి. ట్రంప్ టారిఫ్‌లు భారత ఆర్థిక వ్యవస్థలోని కీలక రంగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అయితే, అధికార వర్గాలు దీన్ని కొట్టిపారేశాయి. -మిగతా 2లో

## అన్న క్యాంటీన్లను రద్దు చేసి జగన్ పేదల కడుపు కొట్టారు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 01)**

గతంలో అన్న క్యాంటీన్లను రద్దు చేసి జగన్ పేదల కడుపు కొట్టారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో కొత్తగా మంజూరైన వితంతు పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కూటమి



ప్రభుత్వంలో రూ.5కే అన్నం పెడుతూ రోజుకు 2.5 లక్షల మంది ఆకలి తీర్చుతున్నామన్నారు. తొలి ఏడాదిలోనే 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు చెప్పారు. ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ అమలు చేయబోతున్నామని తెలిపారు. “తల్లికి వందనం కింద ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా రూ.15 వేలు అందజేస్తూ, తల్లిదండ్రులపై భారం తగ్గిస్తున్నాం. దీపం పథకం ద్వారా ఏటా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించబోతున్నాం. గత ప్రభుత్వంలో బకాయిలు పెట్టిన ధాన్యం డబ్బు రూ.1,674 కోట్లు విడుదల చేసి 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చాం. రైతు ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నాం” అని నిమ్మల తెలిపారు.

## చంద్రబాబు సంయమనం వల్లే జగన్ ఇంకా రోడ్లపై తిరుగుతున్నారు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 01)**

జగన్‌పై భాజపా ఎంపీ సీఎం రమేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుది జగన్ లాంటి కక్ష సాధింపు వ్యక్తిత్వం కాదని అన్నారు. ఏపీలో కక్ష సాధింపు సంస్కృతి తెచ్చిందే జగన్ అని విమర్శించారు. వైకాపా కక్ష సాధింపు జాబితా పంపుతానని, జగన్ చదువుకోవాలని ఎద్దేవా చేశారు.

“చంద్రబాబు సంయమనం వల్లే జగన్ ఇంకా రోడ్లపై తిరుగుతున్నారు. పెద్దిరెడ్డిపై సీఎంకు కక్షసాధింపు ఉంటే ఎప్పుడో చర్యలుండేవి. ఆయన కేవలం రాష్ట్రం మంచి కోసమే ఆలోచిస్తున్నారు. జగన్ రాకముందు రాష్ట్రంలో కక్షసాధింపులు లేవు. వైకాపా పాలనలో కూటమి నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టారు. చంద్రబాబు, పవన్‌ను బయటకు రాకుండా అడ్డుకున్నారు. వైకాపా నాయకులు స్వేచ్ఛగా -మిగతా 2లో



## అన్నదాత సుఖీభవ పథకం కేంద్రంతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వమే రూ.20 వేలు ఇవ్వాలి: షర్మిల

**చంద్రబాబు ఎన్నికల వేళ రైతుకు రూ॥20 వేలు ఇస్తామన్నారన్న షర్మిల**

**ఇప్పుడు కేంద్రం నిధులతో ముడిపెడుతున్నారని విమర్శలు**

**రైతుకు నేరుగా రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 01)**

ఏపీలోని కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇచ్చేది అన్నదాత సుఖీభవ కాదని, అన్నదాత దుఃఖీభవ అని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలు అందరికీ కాదని, కొందరికేనని ఆరోపించారు. ఏపీలో 76.07 లక్షల మంది రైతులుంటే... చంద్రబాబు సర్కారు ఎంపిక చేసింది కేవలం 47 లక్షల మందినే అని వెల్లడించారు. వడపోతల పేరుతో 30 లక్షల మంది రైతులకు టోకరా వేశారని షర్మిల మండిపడ్డారు. “ఇప్పటికే గ్యాస్ సిలిండర్లు సగం మందికే ఇస్తున్నారు... తల్లికి -మిగతా 2లో



## వైకాపా నేతలు రెచ్చగొట్టే పనులు చేస్తున్నారు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 01)**

రాష్ట్రంలో వైకాపా అరాచకాలు చేస్తోందని ఏపీ రవాణాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రాయచోటిలో ఆయన సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైకాపా నాయకులు ఎక్కడికి వెళ్లినా ప్రజలను రెచ్చగొట్టే పనులు చేస్తున్నారని విమర్శించారు.“వైకాపాకు మహిళల ఓట్లే ముఖ్యం కానీ, వారిని గౌరవించడం తెలియదు. -మిగతా 2లో

## బందిపోటు దొంగల కంటే జగన్ ప్రమాదకరం: చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 01)**

బందిపోటు దొంగల కంటే జగన్ ప్రమాదకరమైన వ్యక్తి అని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు విమర్శించారు. రూ.3,700 కోట్ల అక్రమార్జన కోసం జే బ్రాండ్లు తాగించి ప్రజల ప్రాణాలు బలిగొన్నారన్నారు. పల్నాడు జిల్లా వినుకొండలో వితంతు పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడారు.

“అబద్ధాలు, అసత్య ప్రచారాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైకాపా మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించకుండా జైలుకెళ్లి మొసలి కన్నీళ్లా? మహిళలను కించపరిచేవాళ్లు, దూషించేవాళ్లను ప్రోత్సహించడమే జగన్ పని. ఆయన అవినీతి ఆకలి, అరాచకాల కారణంగానే ఎంపీ మిథున్‌రెడ్డి జైలు పాలయ్యారు. పరామర్శ పేరుతో యాత్రలు, ర్యాలీలు చేపట్టి ఉద్రిక్తతలను పెంచుతున్నారు.” అని జీవీ ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ఎస్సీ, ఎస్టీ కేసులో బాధితులకు రూ.9.50 లక్షలు మంజూరు

### బాధితుల తరపున పోరాడిన దళిత నాయకులు నీలం నాగేంద్రరావు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)

తాళ్లూరు మండలం శివరాంపురం గ్రామానికి చెందిన ఆబోతు విమలమ్మ భర్త వెంకటేశ్వర్లు అను వారికి ఎస్సీ ఎస్టీ కేసులో బాధితులకు ప్రభుత్వ నుండి 9,50,000 మంజూరు అయినవని త్వరగా బిల్లు పెట్టి బాధితులకు ఎస్సీ ఎస్టీ కాంపెన్సేషన్ వచ్చేలా చూడాలని తాళ్లూరు తహసీల్దారును బాధితులతోపాటు కలిసి కోరిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య ఈసందర్భంగా అంజయ్య మాట్లాడుతూ శివరాంపురం గ్రామానికి చెందిన ఆబోతు విమలమ్మ భర్త వెంకటేశ్వర్లు కు కొంత రిజిస్టర్ కలిగిన భూమి ఉన్నది ఈ భూమి మోదపల్లి గ్రామ ఇలాకాకు చెంది అద్దంకి మండల పరిధిలో ఉన్నది వారి భూమిని కాజేయాలని కుట్రతో శివరాంపురం అగ్రకులానికి చెందిన ఆలోకం హరిబాబు మరియు ఆలోకం చిన్నమ్మాయి అనువారు విమలమ్మ వేసుకున్నటువంటి జొన్న పంటను ట్రాక్టర్ తో తొక్కించి వారి కుటుంబ సభ్యులపై దాడి చేశారని విమలమ్మ కుటుంబ సభ్యులు దారా అంజయ్య దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం తో మాట్లాడి నాగేంద్రం సలహా మేరకు జరిగిన ఘటనపై నిందితులపై చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని అప్పటి అద్దంకి సీఐ తో అంజయ్య మాట్లాడి కంప్లైంట్ చేయటం జరిగినది ఈ ఘటనపై తేదీ 4/3/24 న అద్దంకి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 90/24 గా కేసు నమోదు అయినది ఈ కేసులో ఏడుగురు పై ఆ లోకం హరిబాబు దాడి చేసి కులం పేరుతో దూషించిన ఘటనలో బాధితులకు ప్రభుత్వం నుండి ఎస్సీ ఎస్టీ యాక్ట్ క్రింద తొమ్మిది లక్షల 50 వేలు మంజూరు అయినవి అని అంజయ్య బాధితులతో పాటు తాళ్లూరు మండల తహసిల్దార్ బి వి రమణారావును కలిసి బాధితులకు మంజూరు అయినటువంటి కాంపెన్సేషన్ ను త్వరగా బిల్లు పెట్టి బాధితులకు అందే విధంగా కృషి చేయాలని కోరడమైనది ఈ సందర్భంగా అంజయ్యతో పాటు మాల మహానాడు వ్యవసాయ సంఘం మండల నాయకులు జనుమాల వెంకటేశ్వర్లు బాధితులు పాల్గొన్నారు.

## లింగారెడ్డిపల్లిలో ప్రపంచ తల్లిపాల వారోత్సవం





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 1)

మండలంలోని లింగారెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రము నందు కనిగిరి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో "ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు" లో భాగంగా మొదటి రోజు శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. వి .ఎస్ పార్వతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పార్వతి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డకు అరగంటలోపు తల్లి ముర్రుపాలు తాగించాలని, అవి శిశువుకు మొదటి టీకా వలే పని చేసి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని, నిమోనియా, డయోరియా వంటి వ్యాధులు రాకుండా కాపాడుతాయని అన్నారు. ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలని, రోజుకు 8 నుంచి 10 సార్లు ఇవ్వాలని ,అనుబంధ పోషకాహారంతో రెండు సంవత్సరంల వరకు తల్లిపాలు ఇవ్వాలని అన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల రొమ్ము ,గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుతాయని, గర్భవతిగా ఉన్నప్పటినుండే సరైన పోషకాహారం తీసుకోవాలని ,తల్లికి పాలు ఉండాలంటే పండ్లు, పాలు, చేపలు, గుడ్లు, మాంసము, తాజా ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు, అమ్మ పాలు అమృతముతో సమానమని, బిడ్డకు తొలి ఆహారం అమ్మపాలే అని ఇది ప్రకృతి ప్రసాదించిన వరమనే అన్నారు. తల్లిపాల వల్ల ప్రయోజనాలు, ఆవశ్యకతను గూర్చి అవగాహన కల్పించారు. తదుపరి గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వ హించిరి. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ పి. నాగమణి అంగన్వాడీ కార్యకర్త సిహెచ్. సరస్వతి సహాయకురాలు భాగ్యలక్ష్మి గర్భవతులు, బాలింతలు, కిషోర్ బాలికలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం

2028 డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చా. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం. వైకాపా హయాంలో ఐదేళ్ల పాటు విధ్వంసం చేశారు.. కేంద్ర పథకాలను నిలిపివేశారు. తల్లికి వందనం హామీని నిలబెట్టుకున్నాం.. ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. అమెరికాకు గ్రాండ్ క్యానియన్‌లా మనకు గండికోట ఉంది. దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశా. హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టాం. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారు"అని చంద్రబాబు అన్నారు.

## ఎలాంటి ప్రతీకార చర్యలు ఉండవు.. ట్రంప్ సుంకాలపై భారత్..

తొలిగా అణు పరీక్షలు చేసినప్పుడు కూడా మనపై ఇలాంటి ఆంక్షలే విధించారని.. ఆ సమయంలో మనది చాలా చిన్న ఆర్థికవ్యవస్థ అని అన్నారు. ప్రస్తుతం భారత ఆర్థికవ్యవస్థ చాలా అభివృద్ధి చెందిందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. చర్చలు కొనసాగుతున్నాయని.. ఇరుదేశాల ప్రయోజనాలకు ఉపయోగపడే పరిష్కారానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు.అమెరికాతో చర్చలు కొనసాగుతున్నాయని, భారత్ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తుందని అటు కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ కూడా పార్లమెంటులో పేర్కొన్నారు. దేశ ప్రయోజనాలు, చిన్న పరిశ్రమలు, రైతులు, వ్యాపారుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుందనే కారణంతో సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈసందర్భంగా ఇరుదేశాలపై ఆయన విరుచుకుపడ్డారు. రష్యాతో భారత్ ఏం చేస్తుందన్న విషయాన్ని అసలు పట్టించుకోబోమన్నారు. ఇద్దరూ వారి మృత ఆర్థిక వ్యవస్థలను దిగజార్చుకోనీయండని, కలిసి మునగనీయండని వ్యాఖ్యానించారు. ఇక, ఈ వ్యాఖ్యలను లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా సమర్థించారు. భారత ఆర్థికవ్యవస్థ పతనమైందని, అది ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు తప్ప ప్రతిఒక్కరికీ తెలుసని ఎద్దేవా చేశారు.

## చంద్రబాబు సంయమనం వల్లే జగన్ ఇంకా రోడ్లపై తిరుగుతున్నారు

తిరుగుతున్నారంటే సీఎం పిలుపే కారణం. వైకాపా హయాంలో జరిగిన ప్రతి అవినీతిపై సీఎం చంద్రబాబు విచారణ జరిపించాలి. రాష్ట్రంలో పోలీసు సిబ్బంది సరిపోకపోతే సీబీఐ, ఈడీ సహకారం కోరతాం. జగన్ అవినీతి కేసుల విచారణ వేగవంతానికి కృషి చేస్తాం. పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక జరగబోతోంది. బీటెక్ రవి భార్య పోటీ చేస్తున్నారు.. తప్పకుండా ఆమె గెలుస్తారు. వైకాపా మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. రాష్ట్రం అభివృద్ధి చెందడం జగన్‌కు ఇష్టం లేదు. కేవలం ఆయన కుటుంబం అభివృద్ధి చెందితే చాలు" అని సీఎం రమేశ్ అన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకం కేంద్రంతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వమే రూ.20 వేలు ఇవ్వాలి: షర్మిల

వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు కోత పెట్టారు... ఇప్పుడు సుఖీభవ పేరుతో రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వమే రూ.20 వేలు ఇస్తుందని ఎన్నికల ప్రచారంలో బాబు గారు ఊదరగొట్టారు. కానీ గెలిచాక నాలుక మడతేశారు... కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో ముడిపెట్టారు.

కేంద్రం ఇచ్చే రూ.6 వేలు పక్కనబెడితే రాష్ట్ర నిధుల నుంచి మీరు ఇచ్చేది రూ.14 వేలు మాత్రమే. ఆనాడు ప్రతిపక్షంలో పెద్ద పెద్ద మాటలు చెప్పారు. కేంద్ర పథకంతో రాష్ట్రానికి ఏం సంబంధం అని మాటల తూటాలు పేల్చారు. కేంద్రం నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తున్నప్పుడు మీరు ఇచ్చినట్టు ఎలా చెప్పుకుంటారు అని నాడు ప్రశ్నించారు. రెండూ కలిసే ప్రశ్నే లేదన్నారు.

ఆనాడు అన్ని మాటలు చెప్పిన మీరు ఇప్పుడు కేంద్రం నిధులతో ఎందుకు లింక్ పెట్టారు? మీరు ఇస్తామని చెప్పిన రూ.20 వేలలో కేంద్రం వాటాను ఎందుకు కలిపారు? హామీలు ఇచ్చేముందు కేంద్రం వాటాతో కలిపి అని ఎందుకు చెప్పలేదు? కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్ పథకం దేశంలో ఉన్న రైతులందరికీ... ఏపీకి మాత్రమే కాదు కదా! దీనికి చంద్రబాబు గారు సమాధానం చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు రూ.20 వేలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం" అంటూ షర్మిల స్పష్టం చేశారు.

## వైకాపా నేతలు రెచ్చగొట్టే పనులు చేస్తున్నారు

ఈనెల 15 నుంచి మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఇప్పటికే 1400 కొత్త బస్సులు కొనుగోలు చేసింది. మరో 1500 విద్యుత్ బస్సుల కొనుగోలుకు టెండర్లు పిలవబోతున్నాం. మహిళా ప్రయాణికుల రద్దీ దృష్ట్యా బస్టాండ్లలో సౌకర్యాలు మెరుగుపరుస్తున్నాం" అని మంత్రి వివరించారు.

## వృద్ధులకు, వికలాంగులకు కొండంత భరోసా అన్న ఎన్టీఆర్ పింఛన్

### యాగంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 1)

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీఆర్ భరోసా పింఛన్ లు పండుటాకులకు,వితంతువులకు వికలాంగులకు కొండంత భరోసానిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు పేర్కొన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకమైన నిర్వహిస్తున్న ఎన్టీఆర్ పింఛన్ డిస్ట్రిబ్యూషన్ పంపిణీలో మాచర్ల పట్టణంలోని వృద్ధులకు,వితంతువులకు,వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాగంటి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను 3000 నుండి ఒక్కసారిగా 4000 వేలకు పెంచి ఇవ్వడమే కాకుండా ప్రతినెలా ఒకటవ తేదీన వారికి అందిస్తున్నారని వికలాంగులకు 6000 దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు 15వేల రూపాయలు ఇస్తున్నారని చెప్పారు. అలాగే గత వైసిపి ప్రభుత్వంలో ధ్వంసమైన అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. అలాగే గత వైసిపి ప్రభుత్వంలో ఆగిపోయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పరుగులు పెట్టించడమే కాకుండా రాజధాని అమరావతిని అంచలంచెలుగా అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు వేగంగా జరుగుతున్నాయన్నారు. దీనికి తోడు నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా పలు రంగాలలో శిక్షణ ఇవ్వడమే కాకుండా జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలుస్తోందన్నారు.

ఎన్టీఆర్ భరోసా కింద ఆగస్టు నెల సామాజిక భద్రత పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం రూ.2,750 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కొత్తగా 1.09 లక్షల మంది వితంతువులకు స్పౌజ్ కేటగిరీ కింద కొత్త పింఛన్ లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మాచర్ల నియోజకవర్గంలో 716 కొత్త స్పౌజ్ పింఛన్లు వచ్చాయని పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయం సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇళ్ల వద్దనే పింఛను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్లకే 40000 వేల కోట్లు లబ్ధిదారులకు అందించటం భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేదు అని కానీ చంద్రన్న సంక్షేమం మరియు అభివృద్ధి ని సమాన ఫలాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారని ఆంధ్ర రాష్ట్ర ప్రజల సంక్షేమమే చంద్రన్న లక్ష్యమని వెల్లడించారు. ఆగస్టు 2, 2025 వ తేదీన మరో సూపర్ సిక్స్ హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చబోతోంది. ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహకారం చేస్తామని చంద్రబాబు అన్నదాతలకు ఇచ్చిన హామీలో భాగంగా.46.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం కింద మొదటి విడత డబ్బులు రూ.7000 చొప్పున జమ కానున్నాయి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన 'మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం' హామీ ఈ ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో అమలు కాబోతోంది. ఈ పథకానికి 'స్త్రీశక్తి' అని పేరు పెట్టారు. ఇందు కోసం మహిళలకు జారీ చేసే 'జీరో ఫేర్ టికెట్' పై 'స్త్రీశక్తి' అని ముద్రించి ఉంటుంది అని వెల్లడించారు. తలకాయలు తొక్కించుకుని వెళ్లే జగన్ క్రిమినల్ ఆలోచనలు ఒకవైపు. ప్రజల తలరాతలు మారుస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తోన్న చంద్రబాబు దార్శనిక ఆలోచనలు మరోవైపు అని వెల్లడించారు. ఏడు దశాబ్దాల వరికపూడిశెల ప్రాజెక్ట్ కల నెరవేరింది. అనేక ఇబ్బందులను దాటుకుని నేడు ప్రాజెక్ట్ నిర్మాణానికి కీలక అడ్డుకట్టగా ఉన్న ఫారెస్ట్ క్లియరెన్స్ కు చెల్లించాల్సిన నగదు రూ. 14 కోట్ల, 81 లక్షలను అటవీశాఖ ఖాతాలో ఏపీ ప్రభుత్వం జమ చేయటం జరిగిందని ఈ ప్రాజెక్టు ఎంతో ప్రతిష్టాత్మక తీసుకున్న నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డిని కొనియాడారు. మూడు నియోజకవర్గాల ప్రజల జీవన ప్రమాణాలతో ముడిపడి ఉన్న వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణంతో తాగు, సాగు నీటికి ఇక లోటు ఉండదు అని వెల్లడించారు. ఇలా చెప్పుకుంటూ పోతే గత వైసిపి ప్రభుత్వంలో ధ్వంసమైన అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని చెప్పారు. అత్యధిక మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తుంటే అది చూసి ఓర్వలేని వైసిపి నేతలు ప్రజల్లో ఉనికి కోసం ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా కూటమి ప్రభుత్వం పోలవరాన్ని పూర్తి చేయడం, రాజధాని అమరావతిని నిర్మించడం,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ 2029 లో తిరిగి అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు, వార్డు అధ్యక్షులు బండ్ల బ్రహ్మం, చందు గౌడ్, పల్నాడు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిన్నంశెట్టి కృష్ణ, సచివాలయ అడ్మిన్ శ్రీ లక్ష్మీ, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్దిదారులకు పెన్షన్ల మంజూరు చేయాలి

### కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 1)

అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పెన్షన్లు మంజూరు చేయాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కోరారు. శుక్రవారం కనిగిరి పట్టణంలోని బొగ్గుల గొంది కాలనీలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులతో కలసి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం పెన్షన్స్ పంపిణి చేయు విధానమును వార్డులో పరిశీలించగా గత సంవత్సర కాలం నుండి వికలాంగుల సర్టిఫికెట్ పొంది పెంక్షన్ దరఖాస్తు చేసుకోవడానికి సచివాలయం మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగిన ఫలితం లేకపోయిందని ఆ పెంక్షన్ ద్వారా జీవనధారమణి లభిద్దారుడు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు నూతనంగా పెంక్షన్స్ కూడా ఇవ్వకపోవడం చాలా భారకరమన్నారు.అవ్వ తాతలు లబ్ధిదారులు అర్హత కలిగి పెన్షన్స్ పొందలేక జీవనధారము చాలా కష్ట తరంగా ఉందవి వాటి కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం నూతన పెన్షన్స్ పొందుటకు జాప్యం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెంక్షన్స్ చూడాలని ఆయన కొనియాడారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

# ప్రకాశం

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా శుక్రవారం ఉదయం కొండపి నియోజకవర్గంలోని సింగరాయకొండలో మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పర్యటించి మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే పండుగ వాతావరణంలో పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో (తరువాయి 4లో...)

# సాగునీటి రంగంలో సరికొత్త చరిత్రకు వెల్లటూరు ఆక్విడెక్ట్ నాంది

## రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 1)

సాగునీటి రంగంలో సరికొత్త చరిత్రకు వెల్లటూరు ఆక్విడెక్ట్ నాంది పలికిందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం భట్టిప్రోలు మండలం, వెల్లటూరు గ్రామంలో కృష్ణ పశ్చిమ డెల్టా పరిధిలోని వెల్లటూరు ఛానల్ వద్ద తొలుత రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబుతో కలసి కృష్ణానది నీటి ప్రవాహానికి శాస్త్రోక్త రీతిలో పూజలు జరిపి, కృష్ణమ్మకు పట్టుచీర సమర్పించారు. ఛానల్ వద్ద గల 5 లాకులను తిప్పి భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ కు నీటిని విడుదల చేశారు. అనంతరం భట్టిప్రోలు మెయిన్ డ్రైన్‌పై రూ. 10.75 కోట్లతో నిర్మించిన నూతన ఆక్విడెక్ట్‌ను రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, అధికారులు కలిసి ప్రారంభించారు. వెల్లటూరు ఛానల్ నుంచి నగరం, చెరుకుపల్లి, నిజాంపట్నం రేపల్లెలోని కొంత ప్రాంతం, వేమూరు నియోజకవర్గం జీవాధారమైన భట్టిప్రోలు మెయిన్ డ్రైన్‌పై పురాతన (తరువాయి 4లో...)



# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్
బందోబస్తు సమర్థవంతంగా నిర్వర్తించేందుకు
పోలీసు అధికారులు, సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ
బందోబస్తు నిర్వహించే సమయంలో
విధుల పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తతో ఉండాలి
జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)

అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభోత్సవాన్నిపురస్కరించుకుని రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 2న దర్శి మండలం, తూర్పువీరాయపాలెం గ్రామానికి విచ్చేయుచున్న నేపథ్యంలో శుక్రవారం జిల్లా ఎస్పీ బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులు, సిబ్బందితో ఫంక్షన్ హాల్‌లో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు , సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వారికి కేటాయించిన స్థలాలకు నిర్దేశించిన సమయానికి విధులకు హాజరు కావాలని సూచించారు. హెలిప్యాడ్ నుండి ప్రజా వేదిక ప్రాంతం వరకు, సీఎం కాన్వాయ్ వచ్చే సమయంలో అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. హెలిప్యాడ్, వీఐపీ రూట్ బందోబస్తు, ప్రజా వేదిక,కార్యకర్తల సమావేశం కార్యక్రమం, పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అవసరమైన చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సిబ్బంది తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. (తరువాయి 4లో...)

# బస్సు కోసం పాతికేళ్ళుగా నిరీక్షణ...

## తమ్మడపల్లెకు బస్సును చేర్చిన గూడూరి ఎరిక్షన్‌బాబు

## ఎరిక్షన్ బాబు చొరవతో విద్యార్థులకు తీరిన కష్టాలు

## అభినందనలు తెలిపిన గ్రామస్థులు, విద్యార్థులు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఆగస్టు 1)

యర్రగొండపాలెం మండలంలోని నల్లమల్ల అడవి ప్రాంతానికి దగ్గరగా ఉన్న ఊరు ఆ గ్రామానికి ఇప్పటి వరకు కూడా బస్సు సౌకర్యం లేదు ఆ ఊరికి బస్సు తిరిగింది లేదు తమ్మడపల్లె గ్రామ ప్రజలకు ఇది మరిచిపోలేని ఘట్టం.గత పాతికేళ్లుగా బస్సు రాని వీధుల్లో తాజాగా ఆర్టీసీ బస్సు తొలిసారిగా దూసుకువస్తూ చేరడంతో గ్రామస్థులు ఆనందంతో



ఉత్సాహంగా స్పందించారు. ఊరికి చెందిన చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఈ సంధర్భాన్ని హర్షధ్వానాలతో స్వాగతించారు. ఈ గ్రామానికి చెందిన అనేక మంది విద్యార్థులు పెద్ద దోర్నాల, సానికవరం వంటి సమీప గ్రామాల్లో గల పాఠశాలలు,వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారు. ఆర్టీసీ బస్సు లేని కారణంగా రోజూ ఆటోలు, ప్రైవేట్ వాహనాల్లో అధిక ఖర్చుతోపాటు భద్రత రహితంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. ముఖ్యంగా తన పిల్లలు విద్యావంతులుగా మేధావులుగా చూడాలని తన తండ్రిదండ్రుల ఆశను ఎదగాలనుకునే బాలికల భవిష్యత్తు ఈ రవాణా సమస్యల మధ్య అయోమయంలో చిక్కుకుపోయింది. ఈ సమస్యను తెలుగుదేశం పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఇటీవల ఒంగోలు ఆర్టీసీ ఆర్ఎం సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల కష్టాలను గుర్తించిన ఆర్ఎం, మానవీయ కోణంలో స్పందించి మార్కాపురం డిపో నుంచి ఉదయం సాయంత్రం బస్సు సర్వీసులను ఏర్పాటు హామీ ఇచ్చాడు. తమ్మడపల్లెను చేరిన ఆర్టీసీ బస్సు ఇప్పుడు ఈ ప్రాంతానికి కొత్త శ్వాసను అందిస్తోంది. విద్యార్థులు పాఠశాలకు, కాలేజీలకు సురక్షితంగా, సరసమైన ఖర్చుతో ప్రయాణించగలుగుతున్నారు. గ్రామానికి మళ్లీ బస్సు రావడం ఒక శుభ సూచికగా భావిస్తున్నారు.

**మా ఊరికి బస్సు వస్తుందని మేము ఊహించలేదు బీ** మా గ్రామానికి బస్సు వస్తుందని మేము కలలో కూడా అనుకోలేదని విద్యార్థులు అన్నారు. రోజులు గడుస్తున్నాయి పాలకులు మారుతున్నారే తప్ప మా గోడును ఆలకించే నాథుడే లేకుండా పోయారు. అయితే టిడిపి ఇన్చార్జి గూడూరు ఎరీక్షన్ బాబు ఆయన ఎన్నికల సమయంలో మా గ్రామానికి ప్రచారానికి వచ్చి పరిస్థితిని నేరుగా చూశారు.ఆయన ప్రత్యేక చొరవతో మా గ్రామానికి బస్సు వచ్చేలా కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఇది కేవలం బస్సు రాకే కాదు మాకు గౌరవం తిరిగి వచ్చినట్లుగా ఉంది అంటూ ఓ వృద్ధుడు భావోద్వేగంతో స్పందించారు.తమ్మడపల్లె వాసులకు ఇది సాధారణ రోజు కాదని, ఇది ప్రజల సహకారం, నాయకత్వ ప్రయత్నం, పాలనపరమైన స్పందన కలిసి సాధించిన విజయమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పాతికేళ్లుగా బస్ కోసం ఎదురుచూస్తున్న రాకను నేడు ముద్దుగా స్వీకరించిన మా ఊరు, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి మార్గాలను ఆశా జనకంగా ఎదురుచూస్తోంది.

**ఎరిక్షన్ బాబుకు అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు :** బస్సు కోసం 25 సంవత్సరాలు నుండి ఎదురుచూస్తూ తన గ్రామ ప్రజల విద్యార్థుల భాదను అర్థం చేసుకొని వెంటనే (తరువాయి 4లో...)

# కూటమి ప్రభుత్వం ప్రతీ హామీని అమలు చేస్తుంది

రేపు రైతుల ఖాతాల్లో తొలి విడత డబ్బులు జమ చేస్తాం
అన్నదాత సుఖీభవ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారు
సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయం
ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఆగస్టు 1)

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని వీరాయపాలెంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. శనివారం జరగనున్న సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను సహచర మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. హెలిపాడ్, సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఎలాం టి ఇబ్బం దులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశి ంచారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్ మీడియాతో మాట్లా డుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూడా ప్రభుత్వం ముందు కు వెళుతుందని అన్నారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. (తరువాయి 4లో...)

## కూటమి ప్రభుత్వం ప్రతీ హామీని అమలు చేస్తుంది







ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్లను పెంచినట్లు గుర్తు చేశారు. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధులను జమ చేశామని వివరించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా నేడు రాష్ట్రవ్యాప్తంగా స్పౌజ్ కేటగిరీ కింద కొత్తగా లక్ష వితంతు పింఛన్లను పంపిణీ చేశామన్నారు. అదే విధంగా రేపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని 46,85,838 మంది రైతుల ఖాతాల్లో మొదటి విడతలో భాగంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో మొత్తం రూ.7,000 చొప్పున జమ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)

ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్ 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్ ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్ తో కేవలం రూపాయి రీఛార్జితో 30 రోజుల వ్యాలిడిటీ, అపరిమిత కాలింగ్, రోజుకు రెండు జిబి డేటా అలాగే రోజుకు 100 మెసేజ్‌లు, ఉచిత సిమ్ కార్డు ఇవ్వనున్నట్లు బిఎస్ఎన్ఎల్ గుంటూరు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ సప్పరపు శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లాను కేవలం నూతన వినియోగదారులకు, వేరే నెట్వర్క్ నుండి బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్‌లోకి కొత్తగా వచ్చే వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుంది. ఈ ప్లాన్ కేవలం ఆగష్టు 1వ తేదీ నుండి 31 వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ ప్లాన్ యాక్టివేట్ చేయించుకోవడానికి వినియోగదారులు తమ దగ్గరలోని బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల సేవ కేంద్రాన్ని సంప్రదించగలరు. కనుక అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## సువార్త స్వస్థత మహాసభల్లో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్





(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 1)

నెల్లూరు రోడ్ హైవే 565 అనుకుని ఉన్న ప్రవేట్ స్థలం నందు పాస్టర్ జీవన్ ఏర్పాటు చేసిన సువార్త స్వస్థత మహాసభలు కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ పాల్గొన్నారు. ఆయనతో పాటు వార్డ్ నెంబర్ ఆవుల నారాయణ, ప్రసంగీకులు ఏసుదాసు, అబ్రహము, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి రంగంలో సరికొత్త చరిత్రకు వెల్లటూరు ఆక్విడెక్ట్ నాంది







కాలం నాటి ఆక్విడెక్ట్ కూలిపోవడంతో సాగునీరు అందని పరిస్థితి నెలకొందని రెవెన్యూ రిజిస్ట్రేషన్స్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులు క్రాప్ హాలీడే ప్రకటించాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. ఈ నేపథ్యంలో అడిగిన వెంటనే వెల్లటూరు ఆక్విడెక్ట్ నిర్మాణానికి రూ.10.75 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. రైతులకు పంట నష్టపోకుండా నూతన ఆక్విడెక్ట్ నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన 75 రోజుల్లోనే అక్విడెక్ట్ ను నిర్మించడం ఓ రికార్డ్ గా ఆయన పేర్కొన్నారు. శరవేగంగా నిర్మాణ పనులు పూర్తి చేయించి ప్రారంభించడం ఆనందంగా ఉందని రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.ఈ అక్విడెక్ట్ తో తీర ప్రాంతలైన రేపల్లె, వేమూరు నియోజకవర్గాలను సస్యశ్యామలం చేసి, చివరి ఎకరా వరకు సాగునీరు అందించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వేమూరి ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ పై నిర్మించిన పురాతన అక్విడెక్ట్ నవంబర్ 2024 మాసంలో కూలిపోయిందని, ఈ అక్విడెక్ట్ వలన వేమురు నియోజక వర్గం, రేపల్లె నియోజకవర్గ రైతులు నీరు అందక పొలాలు ఎండిపోయే పరిస్థితి అని ఆయన అన్నారు. రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి వారి చొరవ వలన ఈ ఆక్విడెక్ట్ నిర్మాణానికి 10.75 కోట్ల రూపాయలను త్వరితగతిన మంజూరు అయిందని, ఇందుకు గాను వారికి కృతజ్ఞతలు అని ఆయన అన్నారు. ఈ అక్టిడెక్టు ద్వారా వేమూరు నియోజకవర్గంలోని కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో మొత్తం 11,388 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని ఆయన తెలిపారు. రేపల్లె నియోజకవర్గం లోని చెరుకుపల్లి, రేపల్లె,నగరం మరియు నిజాంపట్నం మండలాల్లో మొత్తం 20,287 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని ఆయన తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధర్‌రావు, ఇరిగేషన్ శాఖ ఎస్సీ వెంకటరత్నం, రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారి రామలక్ష్మి, ఇరిగేషన్ శాఖ ఈఈ లు, డిఈ లు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు












బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. సీఎం కాన్వాయ్ మార్గంలో ఏర్పాటుచేసిన రూట్ మార్గం వద్ద జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయిల్ రన్ ప్రకాశం జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి హెలిప్యాడ్ నుండి ప్రజా వేదిక జరిగే ప్రాంతం వరకు నిర్వహించిన సి.యం కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను పర్యవేక్షించి అధికారులకు , సిబ్బందికి పలు సూచనలు తెలియ చేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా స్పెషల్ పార్టీ, పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి గారి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, ఒంగోలు డి.ఎస్.పి ఆర్ శ్రీనివాసరావు, మార్కాపురం డి.ఎస్.పి యు నాగరాజు, కనిగిరి సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్పీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, దర్శి సీఐ రామారావు, త్రిపురాంతకం సీఐ అసాం, సీఐలు, ఎస్ఐలు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం





మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ఈ రోజు నుంచి రాష్ట్రంలో కొత్తగా లక్షా 8వేల 206 మందికి స్పౌజ్ పింఛన్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలో 5 వేల 174 మందికి, కొండపి నియోజక వర్గంలో 799 మందికి, సింగరాయకొండ మండలంలో 157 మందికి, ఈ పంచాయతీ సచివాలయం పరిధిలో 52 మందికి స్పౌజ్ పింఛన్లు ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. స్థానిక ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నెలలో మూడు హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. 2019 నుంచి నిలిచిపోయిన స్పౌజ్ పింఛన్ల ను ఈ నెల నుంచి ఇస్తున్నామన్నారు. రేపు దర్శిలో ముఖ్యమంత్రి అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఈ నెల 15వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు హామీ అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం అమలు చేయడం జరుగుచున్నదన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పి 4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారన్నారు. పేదప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, సింగరాయకొండ తహసిల్దార్ పుల్లారావు, ఎంపిడిఓ కృష్ణారావు, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## లింగాపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 1)

ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల మండలం లింగాపురం గ్రామంలో శుక్రవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప సర్పంచ్ నాగేశ్వరరావు పాల్గొని వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వ తాతలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.3000 పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచి ప్రతి నెల ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి నేతృత్వంలో మాచర్ల నియోజకవర్గం ప్రశాంత వాతావరణంలో ఉంచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారావు, రేషన్ డీలర్ రమేష్ పాల్గొన్నారు.

## బస్సు కోసం పాతికేళ్ళుగా నిరీక్షణ...




ఆర్టీసీ ఆర్ఎం తో మాట్లాడి వెంటనే బస్సు సౌకర్యం కల్పించినందుకు ఎరిక్షన్ బాబుకి నీటి సంఘం అధ్యక్షులు సుందయ్య దొర గ్రామ కమిటీ అధ్యక్షులు లింగారెడ్డి మాజీ సర్పంచ్ రాజాబాబు మాజీ డీలర్ వెంకట్రావు మునిరామయ్య సన్నెపోగు ఏసేపు సన్నెపోగు పెద్ద బాలయ్య తదితరులు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పేదల కళ్ళల్లో వెలుగులు
## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని







**(షణ్ముఖ వెలుగుస్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 1)**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పేదల కళ్ళల్లో ఆనందాన్ని నింపాయని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఆగస్టు మాసంలో జిల్లాలో అర్హులైన లబ్దిదారులందరికి పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతోందని ఆయన తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా రేపల్లె మండలంలోని పెనుమూడి గ్రామంలో తొలుత పెనుమూడి పుష్కర స్నాన ఘట్టం వద్ద కృష్ణా నది జలాలకు రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖామంత్రి మరియు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పూజ చేసి హారతి సమర్పించారు. అనంతరం ఆళ్ళ మంగమ్మ, గొట్టిముక్కల బ్రాహ్మణేశ్వరరావు, అంకిమ వెంకటేశ్వరరావు లకు వృద్ధాప్య పింఛన్లు, ఆళ్ళ లక్ష్మీ తిరుపతమ్మ, చెవులూరి మహాలక్ష్మి లకు వికలాంగుల పింఛను, కొక్కిలిగడ్డ పాములమ్మ, సజ్జా లక్ష్మీ, మోపిదేవి కుమారీలకు వితంతు పింఛన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు. సందర్భంగా రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి వచ్చి అందిస్తున్నారా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రజల సేవలో అనే ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రతి నెల ఒకటో తారీఖున పింఛన్లను ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నారని వారు తెలిపారు. ఒక నెల, రెండు నెలలు పింఛన్ తీసుకోకపోయినా, మూడో నెల మూడు కలిపి పింఛను తీసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఆగస్టు మాసంలో పింఛన్లు పంపిణీలో భాగంగా 2019 నుండి 2023 వరకు భర్త పెన్షన్ తీసుకుంటూ మరణించిన వారి భార్యలకు ఈ మాసము నుండి స్పోవుస్ పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు రెవిన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్రంలో 26 జిల్లాల్లో 1,08,206 మందికి స్పోవుస్ పెన్షన్ల కింద 43 కోట్ల 28 లక్షల 24 వేల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బాపట్ల జిల్లాలోని 6 నియోజకవర్గాల్లోని 25 మండలాల్లోని 4 మున్సిపాలిటీలో మొత్తం 4233 స్పోవుస్ పెన్షన్లను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీని కింద మొత్తం ఒక కోటి 69 లక్షల 32 వేల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రేపల్లె నియోజకవర్గం లో 756 స్పోవుస్ పెన్షన్లకు 30 లక్షల 24 వేల రూపాయలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారులు రామలక్ష్మి, రేపల్లె మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## కెటిసిలో 64వ జన్మదిన వేడుకలు జరుపుకున్న జెవివి గయాజ్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 1)**

కనిగిరి స్టడీ సర్కిల్ లో జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ భాష 64వ జన్మదినం, జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా సైన్స్ ,టెక్నాలజీ వింగ్ కన్వీనర్ ఫణి కుమార్ జన్మదిన వేడుకలు కెటిసిలో ఘనంగా జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు మధ్య ఈ కార్యక్రమం శుక్రవారం ఉదయం 10 గంటలకు జరిగింది. ఆగస్టు 1వ తేదీన గయాజ్ 63 సంవత్సరాలు పూర్తయి 64వ సంవత్సరంలోకి అడుగిడడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా గయాజ్ మాట్లాడుతూ అందరూ కేక్ కటింగ్ అని చెప్పి కేకులతో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటారు. అలా కేకులు తింటే ఎంతో ప్రమాదమని, పేగుల్లో పేరుకుని పోయి ద్రవపదార్ధంతో చేసినటువంటి ఆ రంగులన్నీ కూడా ఆరోగ్యానికి హానికరంగా తయారవుతాయన్నారు. అందువల్ల కేకులు వద్దు ఫ్రూట్స్ ఏ ముద్దు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు లోకాస్ట్‌తో పళ్ళను టేబుల్ మీద కేకు లాగా అరేంజ్ చేసుకుని అది కట్ చేసుకుని అందరికి పంచితే ఆరోగ్యం అని గయాజ్ అన్నారు. ఆహార పదార్థాలు పిల్లలు ప్యాకెట్లు బయట కొనుక్కొని తింటున్నారని అవి ప్లాస్టిక్తో తయారు చేసిన వస్తువులు కూడా దాంట్లో ఉంటున్నాయన్నారు. దీని మీద ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు శ్రద్ధ వహించి పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కెటిసి స్టడీ సర్కిల్ చైర్మన్, జనవిజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెటిసి పాపారాయుడు, కెటిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఆదినారాయణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవాడలో హాజ్ యాత్ర ఎంబార్కేషన్ పాయింట్ పునరుద్ధరణ

### ఫలించిన సీఎం చంద్రబాబు కృషి
### హజ్ యాత్రికులు వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదు
### ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు , రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి జనాబ్ ఎన్ఎండీ ఫరూక్‌కి, రాష్ట్ర మైనార్టీశాఖ సలహాదారులు జనాబ్ ఎంఏ షరీఫ్‌కి, కేంద్ర మైనారిటీ శాఖ మంత్రి కిరణ్ రిజిజు, కింజరపు రామ్మోహన్నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ తెలిపారు. గన్నవరం విమానాశ్రయ హజ్ యాత్ర ఎంబార్కేషన్ పాయింట్ ను పునరుద్ధరించాలని కోరుతూ కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు రాసిన లేఖ కు స్పందిస్తూ కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ విజయవాడను హజ్ ఎంబార్కేషన్ పాయింట్‌గా ప్రకటిస్తూ ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ మేరకు షేక్ రసూల్ మహమ్మద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విజయవాడను తిరిగి ఎంబార్కేషన్ పాయింట్ గా చేర్చడం ముస్లిం యాత్రికులకు పెద్ద ఊరట అని తెలిపారు. ముస్లిం సోదరులు ఇక పై హజ్ యాత్ర కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, మన రాష్ట్రం నుంచే హజ్ యాత్ర ప్రారంభించవచ్చని తెలిపారు. ఈ నిర్ణయంతో మన రాష్ట్రంలోని యాత్రికులకు ప్రయాణ శ్రమ తగ్గుతుందని తెలిపారు. ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిన విధంగా హజ్ యాత్రికులకు 1లక్ష రూపాయలు సబ్సిడీను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో విజయవాడ హజ్ ఎంబార్కేషన్ పాయింట్ వద్ద మరిన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ హాసన్ బాషా కృషి చేస్తారని పేర్కొన్నారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ పునరుద్ధరణకు కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, హజ్ కమిటీ చైర్మన్ షేక్ హాసన్ బాషాకు ముఖ్యంగా కేంద్ర మైనారిటీ, విమానాయన వ్యవహారాల మంత్రిత్వశాఖ మంత్రి షేక్ రసూల్ మహమ్మద్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సమస్యల మీద నిబద్ధతతో పనిచేసేదీ ఎన్డీఏ ప్రభుత్వం మాత్రమే

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, ఆగస్టు 1)**

ప్రజా సమస్యల మీద నిబద్ధతతో పని చేసేది ఒక్క ఎన్డీఏ ప్రభుత్వం మాత్రమేనని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కొనకనమిట్ల గ్రామం, పొదిలి పట్టణంలోని 238వ బూత్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారన్నారు. అయినా ఇచ్చిన మాట కు కట్టుబడి పార్టీలు, కులాలకతీతంగా వృద్ధులకు, వితంతువులకు రూ.4,000లు, వికలాంగులకు రూ.6,000లు, తల సేమియా కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు, సంపూర్ణ వికలాంగులకు రూ.15వేలు పెన్షన్లు ప్రతి నెల ఒకటవ తేదీనే వారి ఇంటికి వెళ్లి అధికారులు, ప్రజాప్రతినిధులు అందిస్తున్నారని అన్నారు. వైసిపి నాయకులు తమ ప్రభుత్వంపై బురద చల్లాలని చూస్తున్నారని ఇచ్చిన మాట కట్టుబడి ఇప్పటికే సూపర్ సిక్స్ హామీలల్లో నాలుగు హామీలు అమలు చేశామని తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ వారి తల్లి అకౌంట్లో డబ్బులు జమ చేసామని, సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామని, రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నదాత సుఖీభవ పేరుతో ప్రతి రైతు ఎకౌంట్లో రూ.20 వేల రూపాయల గాను రూ.7,000లు జమ చేయబోతున్నామని, ఆగస్టు 15 నుండి మహిళలకు శ్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోకి త్వరలో 9 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి రాబోతున్నాయని తద్వారా ఎనిమిది లక్షల 50వేల మందికి కొత్త ఉద్యోగాల రూపకల్పన జరుగుతుందని అన్నారు. త్వరలో మార్కాపురం నియోజకవర్గంలో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ 1500 కోట్ల రూపాయలు పెట్టుబడితో నెలకొల్పు బోతున్నారని ఈ పనులు ఇప్పటికే ప్రారంభం అయ్యాయి అని తద్వారా వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగుల కల్పన జరుగుతుందని, వేలాదిమంది రైతులకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. వైసిపి నాయకుల కల్లబల్లి మాటలు నమ్మవద్దని ప్రజలు వారికి బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల మండల పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్, గొట్లగట్టుసర్పంచ్ పెరికె సుఖదేవ్, మార్కాపురం ఎఎంసి చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, మువ్వ కాటంరాజు, పొదిలి మండల మాజీ జడ్పీటిసి సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు, పొదిలి ఏఎంసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, ముని శ్రీనివాసులు, ఏఎన్ఎం విజయ, తానికొండ వెంకట్రావు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 1)**

మండల కేంద్రమైన ఉలవపాడు సెక్టార్: 4 అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం రోజున సిడిపిఓ డి. మాధవి లత ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులు, బాలింతలు, తల్లులు, అత్తలు అందరూ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే మొదట వచ్చే పసుపు పచ్చ పాలలో కొలెస్ట్రాల్ ఉంటుంది. అది బిడ్డకు రోగ నిరోధక శక్తి కింద పనిచేస్తుందని తెలియజేశారు. సూపర్వైజర్ కె. రమాదేవి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు తినే ఆహారంతో పాటు అంగన్వాడిలో ఇచ్చే ఆహారం తీసుకోవాలి. అదేవిధంగా రెండు గంటలు తప్పనిసరిగా నిద్రపో వాలి గర్భం దాల్చిన అప్పటినుండి ప్రసూతి సమయంలోపు 12 కేజీల బరువు పెరగాలని ప్రతినెల హెచ్ బీ పర్సంటేజీ, వెయిట్ చెక్ చేసుకోవాలని తెలియజేశారు. ఏఎన్ఎమ్ లు, ఎం ఎల్ హెచ్ పి, ఆశాలు కూడా తల్లిపాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భవతులు, అంగన్వాడి కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## మార్కాపురం పట్టణంలో రేస్ ఇన్స్టిట్యూట్ ప్రభంజనం

### కానిస్టేబుల్ ఫలితాలలో 24 మంది
### రేస్ ఇన్స్టిట్యూట్‌లో కోచింగ్ తీసుకున్నవారే
### తమ సక్సెస్‌కు అక్కడ పనిచేసే ఉపాధ్యాయులే మూలమంటున్నా విద్యార్థులు




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 1)**

మార్కాపురం పట్టణంలో రేస్ ఇనిస్ట్యూట్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారనే చెప్పాలి. శుక్రవారం విడుదలైన పోలీస్ రిక్రూట్మెంట్ ఫలితాలలో రేస్ ఇన్స్టిట్యూట్లో కోచింగ్ తీసుకున్న 24 మంది విద్యార్థులకు కానిస్టేబుల్ లాగా ఎంపికయ్యారని రేస్ వ్యవస్థాపకులు, గౌరవ సలహాదారులు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని, డైరెక్టర్ బత్తుల లక్ష్మీనారాయణ తెలిపారు. అక్కడ కోచింగ్ తీసుకోవడం పోటీ పరీక్షల్లో తమకు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చిందని విద్యార్థులు తెలియజేశారు. 11 మంది సివిల్ కానిస్టేబుళ్లు, 13 మంది సిఆర్పిఎఫ్ కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయినట్లు తెలిపారు.

## కొత్తగా మంజూరైన పింఛన్లు - పంపిణీ చేసిన టీడీపీ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 1)**

కంభం పట్టణంలో కూటమి ప్రభుత్వం కల్పించిన స్పావుజ్ ఆప్షన్ కింద కొత్తగా శాంక్షన్ అయిన పింఛన్ నగదుని, గిద్దలూరు నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశానుసారం, మంజూరైన పింఛన్ నగదుని ఇంటి వద్దకు వెళ్లి నగదును అందించిన, కంభం పట్టణ అధ్యక్షులు, ఓ. మాధవ మూర్తి, కంభం మండలం టీ ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు జూనియర్ గౌస్ పాల్గొన్నారు. పింఛన్ అందుకున్న పింఛన్ దారులు అర్హులను గుర్తించి ఇంటివద్దకే వచ్చి పింఛన్ అందించినందుకు ఆనందం వ్యక్తం చేశారు.

# సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## వై రవీంద్రబాబు పిలుపు







(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 1)

సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడు, రైతు, బడుగు, బలహీన వర్గాల ప్రజలపై ఉందని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు అన్నారు. ఈ నెల 20 నుంచి 25 వరకు ఆరు రోజుల పాటు ఒంగోలు వేదికగా జరిగే సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. కనిగిరిలోని సిపిఐ పార్టీ కార్యాలయం దరిశి చెంచయ్య భవనం నందు శుక్రవారం నిర్వహించిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై రవీంద్రబాబు పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి 25 వరకు ఒంగోలు వేదికగా జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. పేదల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు. అలాంటి కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలను మన జిల్లాలో జరుపుకోవటం మనందరికీ గర్వ కారణమని ఆయన అన్నారు. ఈ మహాసభలను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడు, రైతు, బడుగు, బలహీన వర్గాల ప్రజలపై ఉందని అన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని ప్రజలంతా ఈ మహాసభల్లో చురుగ్గా పాల్గొని మహాసభలకు గౌరవం తేవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ ఈ మహాసభలు మన జిల్లాలో జరగడం గర్వకారణమని చెబుతూ, పార్టీ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తయిన తర్వాత తొలిసారిగా మన జిల్లాలో ఈ మహాసభలు జరగడం విశేషమని పేర్కొన్నారు. మహాసభలకు అవసరమైన నిధుల సమీకరణలో తాము ముందుండి కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరు తమవంతుగా సహాయం చేయాలని కోరారు. అలాగే, పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. కమ్యూనిస్టు ఉద్యమం ఫలితంగా ప్రారంభమైన ఈ ప్రాజెక్టు ఇప్పటికీ పూర్తి కాకపోవడం బాధాకరమని, ఇది ప్రకాశం జిల్లా ప్రజల చిరకాల కోరికగా నిలిచిందని అన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ కాలువలు అలాగే డిస్ట్రిబ్యూటరీలకోసం ప్యాకేజ్ 2 మరియు ప్యాకేజ్ 4 కింద క్లిష్టమైన పనులు పూర్తి చేయడానికి రూ.106.39 కోట్ల రూపాయలు మంజూరు చేశామని చెబుతున్న ప్రభుత్వాలు పనులు పూర్తి చేయడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ మేమే శంకుస్థాపన చేశామని చెబుతున్న చంద్రబాబు ప్రభుత్వం శంకుస్థాపన చేసిన 29 సంవత్సరాలలో చంద్రబాబు నాయుడు మూడుసార్లు సీఎం పదంలో ఉండి ఇంకా ప్రాజెక్ట్ ఎందుకు పూర్తి చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జిల్లా ప్రజలకు తాగు, సాగునీటి కోసం ఈ ప్రాజెక్టు ఎంత ముఖ్యమో ప్రభుత్వానికి గుర్తుచేస్తూ, ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సిపిఐ పార్టీ పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. నిర్మాణంలో ఉన్న టిట్కో గృహాలను వెంటనే నిర్మించి, పేదలకు అందజేయాలని అలాగే ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలకు పట్నంలో 2 సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు మాట్లాడుతూ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను ఘనంగా నిర్వహించేందుకు ప్రజల సహకారం అనివార్యం అని పేర్కొన్నారు. ఈ మహాసభలు సిపిఐ స్థాపనకు 100 సంవత్సరాల తర్వాత మన జిల్లాలో జరగడం గర్వకారణమని, ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రజలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కనిగిరి మండల సహాయక కార్యదర్శి షేక్ గులాం హుస్సేన్, నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్, ఏఐటీయూసీ నాయకులు ఖాసింపీరా, రైతు సంఘం నాయకులు బాలిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్, ఇఫ్రాజ్, తాహిద్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వితంతువులకు అండగా కూటమి ప్రభుత్వం

### టీడీపీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 1)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమం , రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్నాడని అందుకు నిదర్శనమే నూతనంగా వితంతువులకు మంజూరు చేసిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లేనని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వితంతువు పెన్షన్ల కోసం మహిళలు ఎదురుచూసిన ఫలితం లేకుండా పోయిందని , నేడు కూటమి ప్రభుత్వం వితంతువుల మొహంలో ఆనందాన్ని నింపే విధంగా 4 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం శుభపరిణామం అన్నారు. పందలపాడు గ్రామంలో నూతనంగా నలుగురికి వితంతు పెన్షన్లు మంజూరయ్యాయని వారికి శుక్రవారం ఉదయం తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. వితంతువు పెన్షన్లు మంజూరు చేయించిన కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కంజుల రామచంద్రారెడ్డి , కంజుల కృష్ణారెడ్డి, సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ చిత్తారి ఆదిలక్ష్మి , పార్టీ కార్యకర్తలు గోచిపాతల దావీదు, గోచిపాతల దావీదు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీలకు పోటీగా ప్రకాశం ఇంజినీరింగ్ విద్యార్థికి 7.5 లక్షల ప్యాకేజీ



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 1)

కందుకూరు ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల 2025 బ్యాచ్‌కు చెందిన విద్యార్థి పి ప్రసాద్ ప్రముఖ మల్టీ నేషనల్ టెక్నాలజీ సంస్థ తేజస్ నెట్‌వర్క్స్‌లో రూ. 7.5 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగావకాశం పొందాడు. సాధారణంగా ఐఐటీలు, ఎన్ఐటీలు వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థల విద్యార్థులను మాత్రమే ఎంపిక చేసుకునే ఈ సంస్థలో, ప్రైవేట్ కళాశాల విద్యార్థి ఎంపిక కావడం గర్వకారణం. కాలేజీలో అందించిన శిక్షణ, మెంటరింగ్, మాక్ ఇంటర్వ్యూలు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు అతడిని ఈ స్థాయికి చేర్చాయి. ఈ సందర్భంగా కళాశాల కారస్పాండెంట్ డా. కంచర్ల విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి కంపెనీలో ఈ స్థాయి ప్లేస్‌మెంట్ కళాశాల ప్రతిష్టను, విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నదని పేర్కొన్నారు. ప్లేస్‌మెంట్స్ విజయవంతంగా సాగేందుకు కళాశాల ట్రెజరర్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అందించిన మద్దతును ప్రత్యేకంగా గుర్తుచేశారు. ప్రిన్సిపాల్ డా. చదలవాడ రవి కుమార్ మాట్లాడుతూ, కాలేజీలో అందించే శాస్త్రీయ శిక్షణ, పరిశోధన దృక్పథం, సాంకేతిక పరిజ్ఞానం వల్లే ఈ రికార్డు స్థాయి ఉద్యోగం సాధ్యమైందన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం, ధైర్యం, నెట్‌వర్కింగ్ సామర్థ్యాన్ని తీర్చిదిద్దడంలో కళాశాల పాత్ర కీలకమని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు మాట్లాడుతూ, ఈ విజయంతో ఇతర విద్యార్థులకు ప్రేరణ లభించనుందన్నారు. ఇది వ్యక్తిగత ఘనత మాత్రమే కాకుండా, బోధనా సిబ్బంది, శిక్షణా వ్యవస్థ కలిసి ఇచ్చిన ఫలితమని అభిప్రాయపడ్డారు. కళాశాల పరిశోధన, అభివృద్ధి విభాగాధిపతి ఎం లక్ష్మణరావు, అకడమిక్ ఇన్చార్జి షేక్ మీరావలి, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్లు కె సుబ్బారెడ్డి, కె మోహన్‌రావు, ఎం ఎం రాయుడు, అన్ని శాఖల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పి ప్రసాద్‌ను హృదయపూర్వకంగా అభినందించారు.

## తల్లిపాలల్లో మంచి పోషక విలువలు

### డబ్బా పాలువద్దు - తల్లి పాలు ముద్దు

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఆగస్టు 1)

కొండపి మండలం స్త్రీ శిశు సంక్షేమశాఖ సెక్టార్ 2 పరిధిలోని నేతివారిపాలెం గ్రామంలోతల్లిపాలు గురించి వాటి విశిష్టత తల్లిపాలు వాటి విలువలుగురించి సిడిపివో బి సుశీల దేవి పిల్లల తల్లులకు తల్లిపాలు వల్ల కలిగే లాభాలను వాటి పోషక విలువలను పిల్లల తల్లులకు అవగాహన అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో సూపర్వేజర్ టి విక్టోరియరాణి,సర్పంచ్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ర్యాలీ చేయటం గర్భిణీ, బాలింతలు పాల్గొన్నారు





## పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టడం ఎంతవరకు సబబు

### ఆమ్ ఆద్మీ పార్టీ కందుకూరు అసెంబ్లీ కన్వీనర్ నేతి మహేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 1)



కరేడు భూసేకరణ ప్రక్రియ వేగవంతమవుతుంది అంటూ మీడియాలో వచ్చిన కథనాల మీద, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరిహారం పెంచడం జరిగింది. కందుకూరు అభివృద్ధి కోసం సహకరించవలసిందిగా కోరుతున్నాము అన్న అంశం మీద ఆమ్ ఆద్మీ పార్టీ కందుకూరు అసెంబ్లీ కన్వీనర్ నేతి మహేశ్వరరావు మాట్లాడారు. కరేడు ప్రాంతంలో అపార ఖనిజ సంపద ఉంది . అలాంటి రామాయపట్నం పరిసర ప్రాంతాలు కరేడు ప్రాంతం మెటల్ సిటీగా తయారవుతుంది అన్న ప్రచారం జరుగుతున్న సందర్భంలో ఇన్ని వేల ఎకరాలు ప్రభుత్వాలను ఉపయోగించుకునే పారిశ్రామికవేత్తగా ఎదిగిన విశ్వేశ్వర్ రెడ్డి లాంటి క్రోనీ క్యాపిటల్ లిస్టులకు భూమి ఇవ్వడం ఎంతవరకు సరైన విధానమని ప్రశ్నించడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి కే సన్నిహితుడైన కడపకు చెందిన విశ్వేశ్వర్ రెడ్డి లాంటి ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్న పారిశ్రామికవేత్తలకు అపార ఖనిజ సంపదను ఇవ్వాలనుకోవడం సరైన విధానం కాదు అని అలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఇక్కడ పరిశోధనలు చేసి ఒకవేళ ఖనిజ సంపద ఉంటే రైతులను అన్ని వర్గాలను ఒప్పించు మెప్పించే విధంగా పరిహారంతో పాటు ప్రకృతి సమతుల్యతను పాటిస్తూ ప్రతి ఒక్కరికి ఉద్యోగం వచ్చే విధంగా ప్రయత్నించి భూసేకరణ చేయగలిగితే అది జాతి సంపదగా మిగలటంతో పాటు భవిష్యత్తులో ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థలు మన ప్రాంతంలో వచ్చేదానికి అవకాశం ఉంటుంది అన్నారు. అప్పుడు మన నియోజకవర్గం దేశంలోనే అభివృద్ధిలో అగ్రగామిగా ఉంటుంది అని మాట్లాడడం జరిగింది. ఇక్కడ ఎవరికి వ్యక్తిగత ఆజెండాలు ఉండవు కాబట్టి మీరు కూడా మీ మీ సహచరులతో ముఖ్యంగా మీ పార్టీ నాయకులతో లోతైన చర్చ జరిపి ప్రభుత్వానికి విశ్వేశ్వర్ రెడ్డి కి భూసేకరణ విషయంలో నివేదిక ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము అని మాట్లాడడం జరిగింది. వలసలతో సతమతమవుతున్న మన ప్రాంతానికి మన ప్రాంత ఇలవేల్పైనా ఆ మాలకొండ స్వామి నే కందుకూరు తూర్పు తీరాన మెటల్ సిటీకి అవసరమైన ముడి సరుకుని అలాగే మాలకొండ పరిసర ప్రాంతాలలో ఇనుప ఖనిజం తాలూక ముడి సరుకులు ఇవ్వడం జరిగింది అని ఇది మన జాతి సంపద అనే ఇలాంటి జాతి సంపదను విశ్వేశ్వర్ రెడ్డి లాంటి ప్రైవేట్ వ్యక్తులకు ఇచ్చే కార్యక్రమాన్ని మనందరం పార్టీలకతీతంగా వ్యతిరేకించి ప్రభుత్వానికి విన్నవించే కార్యక్రమానికి నాయకత్వం వహించవలసిందిగా ఎమ్మెల్యే గారిని కోరుతున్నామని మాట్లాడడం జరిగింది. సోలార్ ప్లాంట్ లు పెట్టడానికి అయ్యే ఖర్చు కంటే దానిమీద వచ్చే ఆదాయం తక్కువ అయినా కూడా ఇంతలా గత ప్రభుత్వం నుంచి ఈ ప్రాంతం భూములను తీసుకోవాలని ఆలోచించడం అంటే మైనింగ్ వ్యవహారాలలో అనుభవం ఉన్న విశ్వేశ్వర్ రెడ్డి కన్ను కందుకూరు తూర్పు తీర ప్రాంతంలో ఉన్న అపారకనిజ సంపద మీద పడింది అని దానికోసమే జగన్మోహన్ రెడ్డితో సన్నిహితం గా ఉన్న విశ్వేశ్వర్ రెడ్డి ప్రభుత్వం మారగానే టిడిపి పార్టీతో కూడా సన్నిహితంగా ఉంటూ ఖనిజ సంపదను చేతికించుకోవాలని చూస్తున్నాడని మాట్లాడడం జరిగింది. కందుకూరు దీర్ఘకాలిక భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రైతు బిడ్డగా కందుకూరు ప్రాంత ఎమ్మెల్యేగా మీరు అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని అందరితో చర్చించి సరైన నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరుతున్నామన్నారు.

## 16మందికి స్పౌస్ పించన్లు పంపిణీ చేసిన సర్పంచ్ మేళం శివ నారాయణ

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 1)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి , రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య , ఆదేశాల మేరకు ఈరోజు ఆగస్టు ఒకటో తారీఖున స్పౌస్ పెన్షన్స్ అనగా ఎవరైతే భర్త పెన్షన్స్ తీసుకుంటూ మరణిస్తాడు అతని భార్యకి మరుసటి నెలలోనే పెన్షన్ అందించాలని వారిని ఆర్థికంగా బలపరిచే విధంగా ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండాలని వారికి 4000 రూపాయలు భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇంత భారీ అమౌంట్ ని పెన్షన్ గా అందించడం ఒక్క మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా శుక్రవారం కాకర్ల పంచాయతీ లో 16 కొత్త పెన్షన్స్ శాంక్షన్ అయ్యాయి అందులో 13 పెన్షన్లు శివరాయునిపెట గ్రామానికి వచ్చాయి. ప్రతి ఒక్కరికి డోర్ టు డోర్ వెళ్లి ప్రభుత్వం ఇస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి చెప్పి వారికి పెన్షన్ డబ్బులు అందించడం జరిగింది. లబ్ధి పొందిన ప్రతి ఒక్కరు వారి యొక్క సంతోషాన్ని మాటల్లో చెప్పలేనంతగా వివరించారు ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాకర్ల సర్పంచ్ మేళం శివనారాయణ, పార్టీ అధ్యక్షులు చెరుకూరి బ్రహ్మయ్య, నీటి సంఘం అధ్యక్షులు వేమిరెడ్డి రామిరెడ్డి, సీనియర్ నాయకులు రమణారెడ్డి, గంగిశెట్టి శ్రీనివాసులు,నల్లగట్ల కాశీయం,బండారి శ్రీనివాసులు,వేముల రమేష్, వేముల ఓగలయ్య, తరిమెళ్ళ ప్రేమానందం, గురజాల రాజేష్, దాసర బంగారయ్య జాజుల ప్రసాదు, నలగట్ల ఏడుకొండలు, మోపూరి సుబ్బారావు, సచివాలయం ఉద్యోగస్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





## ప్రజల ప్రతి సమస్యకు పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరణ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు







(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఆగస్టు 1)

వినతులతో వచ్చే ప్రజల ప్రతి సమస్యను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. అయిదేళ్ల వైకాపా ప్రభుత్వం ప్రజల సమస్యలు, అర్జీలను పూర్తిగా పట్టించుకోక పోవడమే ఇప్పటికీ ఎదురవుతున్న ఇబ్బందులకు కారణమన్నారాయన. వినుకొండ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ పలువుర ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా నిలిచింది. స్థానికుల నుంచి వచ్చిన పలు సమస్యలను అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించిన జీవీ ఆంజనేయులు, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రెవెన్యూ సమస్యలు, తాగునీటి సమస్యలు, రహదారుల మరమ్మతులు, విద్యుత్ సరఫరా లోపాలు, శాంతి భద్రతలకు సంబంధించి ఎక్కువగా వినతులు వచ్చాయి. మొత్తం 64 మంది తమ అర్జీలు సమర్పించారు. ప్రతి ఒక్క వినతిని ఓపికగా చదివి, సంబంధిత శాఖల అధికారులకు వాటిని పంపిస్తూ పరిష్కార సూచనలు ఇచ్చారు. ప్రజలకు అన్ని వేళలా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటున్నామని, ప్రజా దర్బార్‌ల ద్వారా నేరుగా సమస్యలు తెలుసుకుని తక్షణ స్పందన ఇవ్వాలన్నదే కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు విధానం అని పేర్కొన్నారు. ప్రజా దర్బార్ అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జీవీ ఆంజనేయులు, మళ్లీమళ్లీ వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి శాశ్వత పరిష్కార మార్గాలు రూపొందించండి" అని ఆదేశించారు.

# ఎన్నికల హామీలు నెరవేరుస్తున్న సీఎం చంద్రబాబు

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి





**(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, ఆగస్టు 1)**

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నిబద్ధతతో అమలు చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని చిమట గ్రామంలో మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పర్యటించి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను స్వయంగా అందచేసారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల హామీలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకం ఒక్కొక్కటీ అమలుచేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు. గతంలో కుటుంబంలో ఒక బిడ్డకు మాత్రమే వర్తించే పథకాన్ని తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతున్నదని తెలిపారు. మహిళల పక్షపాతి అయిన ముఖ్యమంత్రి గారు గతంలో మహిళల కష్టాలను చూసి దీపం పథకం ద్వారా గ్యాస్ స్టవ్ లు, సిలిండర్లు పంపిణీ చేశారని, ప్రస్తుతం దీపం- 2 పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఆగస్టు 15 నుండి రాష్ట్రంలోనీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమం కొరకు ఆగస్టు 2న రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గతంలో అందిస్తున్న సామాజిక పెన్షన్లను రూ. 3,000 నుండి పెంచి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద రూ.4,000 అందించడం జరిగిందన్నారు. ఈ రోజు నుంచి రాష్ట్రంలో కొత్తగా లక్షా 8వేల 206 మందికి స్పౌజ్ పింఛన్లు అందిస్తున్నామన్నారు. జిల్లాలో 5 వేల 174 మందికి, కొండపి నియోజక వర్గంలో 799 మందికి, మద్దిపూడి మండలంలో 95 మందికి, ఈ పంచాయతీ పరిధిలో 7 మందికి స్పౌజ్ పింఛన్లు ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. రైతులకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం సహాయంతో కలిపి రూ. 7,000 రైతులు ఖాతాకు ఆగస్టు 2న జమ చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, ఎస్ సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, మాజీ ఎంపీపీ దాసరి వెంకటేశ్వర్లు, రేగుల వీర నారాయణ, యద్రమోతు శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరు నరసింహారావు, మాజీ వైస్ ఎంపీపీ గొంటు హనుమారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 23వ డివిజన్‌లో పెన్షన్ పంపిణీ




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)**

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆదేశానుసారం రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకట రత్నం, క్లస్టర్ ఇంచార్జి షేక్ కపిల్ భాషా సూచన మేరకు 23వ డివిజన్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ ఇవ్వడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్ అందుకోవడం చాలా ఆనందంగా ఉందని, పెన్షన్ డబ్బులతో మందులకు, తమ అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని పెన్షన్ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఐటిడిపి అధ్యక్షులు గోపు వీరాంజనేయులు , డివిజన్ అధ్యక్షులు పబ్బిశెట్టి రాము, డివిజన్ కన్వీనర్ షేక్ అక్బర్ భాషా,106 బూత్ ఇంచార్జి షేక్ అష్రఫ్ అబ్దుల్లా , 107 బూత్ ఇంచార్జి వాయల మల్లిఖార్జున, డేవిడ్ రాజు (సిద్ధు) , సీనియర్ నాయకులు కుంచాల హనుమంతరావు, షేక్ రఫీ , సచివాలయం సిబ్బంది, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో దాదా



**(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 1)**

గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశానుసారం కంభం గ్రామపంచాయతీ పరిధిలోని జామియా మసీద్ సెంటర్ చిన్న మసీద్ పరిసర ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్ (దాదా) ఈ సందర్భంగా దాదా మాట్లాడుతు గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ తీసుకుంటు భర్త మరణిస్తే కూటమి ప్రభుత్వం మరుసటి నెలలో భార్యకు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా లబ్ధిదారులు తెలిపారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పటాన్ నాగూర్ అలీ ఖాన్ సచివాలయ కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి ఏఎన్ఎం ఝాన్సీ రాణి ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఆగస్టు 1)**

కొండపి మండలం ఉప్పలపాడు గ్రామంలో ఉదయం 6 గంటల నుంచి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కొండపి ఇంచార్జ ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీ సెక్రటరీ పుష్పలత, టిడిపి నాయకులు రామ్మూర్తి నాయుడు పాల్గొన్నారు.

## నెరేళ్లలక్ష్మీ కుమారి సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

### బాపట్ల సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ టి మోహన్ రాజు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 1)**

నెరేళ్లలక్ష్మీ కుమారి సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని బాపట్ల సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ టి.మోహన్ రాజు అన్నారు. శుక్రవారం స్థానిక రామ్ నగర్ లోని ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కార్యాలయంలో సూపరిండెంట్ లక్ష్మి కుమారి పదవీ విరమణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మోహన్ రాజు మాట్లాడుతూ సమాచార పౌర శాఖలో 38 సంవత్సరాలుగా అంకితభావంతో సూపరిండెంట్ సేవలందించారని ఆయన అన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖలో టైపిస్ట్ ఉద్యోగంలో చేరి అంచెలంచెలుగా సూపరిండెంట్ స్థాయికి ఆమె చేరారని ఆయన అన్నారు. ఉద్యోగులు కార్యాలయాలలో క్రమశిక్షణతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కార్యాలయ సూపరిండెంట్ లక్ష్మీ కుమారిని పలువురు శాలువాలతో సత్కరించారు. కార్యాలయ సిబ్బంది మరియు బంధుమిత్రులు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డి.పి.ఆర్.ఓ ఆర్. నారాయణరావు, రీజినల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ కార్యాలయ సూపరిండెంట్ నిర్మలాదేవి, సీనియర్ అసిస్టెంట్ పద్మావతి, ఒంగోలు డిపిఆర్ఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సుబ్బమ్మ, ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కార్యాలయ సిబ్బంది స్వర్ణలత, గిరి తదితరులు పాల్గొన్నారు.

## అలగాయపాలెం హెచ్ఎంకు ఉద్యోగ విరమణ సన్మానం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 1)**

మండల పరిధిలోని అలగాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీయస్ హెచ్ ఎంగా పనిచేస్తూ శుక్రవారం ఉద్యోగవిరమణ చేస్తున్న శ్రీ సుదర్శి ప్రభాకరరావుకి సన్మానము, వీడ్కోలు కార్యక్రమం పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రభాకరరావు దంపతులకు విద్యార్థులూ, ఉపాధ్యాయులు పుష్పాభిషేకంతో ఆహ్వానం పలికారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారులు వెంకటరత్నం, పి వి రమణయ్య పాల్గొని ప్రభాకరరావు సేవలను కొనియాడారు. కరేడు కాంప్లెక్స్ చైర్మన్ శ్రీనివాసులు, చాకిచర్ల హెచ్ ఎం జనార్ధన్‌రావు, పెదపట్టపుపాలెం హెచ్ ఎం యస్‌కే సలీంభాషా, రామాయపట్నం హెచ్ ఎం లక్ష్మోజీ, కావలి ఎంఈఓ బండి గోవిందయ్య, మాజీ విద్యాధికారి బి శివన్నారాయణ మాస్టారి బహుముఖ ప్రజ్ఞ, చిత్తశుద్ధి, అంకితభావం, చలనశీలత, సామాజిక చొరవ, బడి, పిల్లల పట్ల చూపే శ్రద్ధ, ఉపాధ్యాయులకు సైతం సేవ చేయడంలోని నేర్పు, సహనం గురించి వివరిస్తూ అభినందనలు తెలిపారు. వారి సేవలు విరమణ తర్వాత కూడా అందించాలని ఆకాంక్షించారు. ప్రభాకరరావు విద్యా, ఉద్యోగ మిత్రులు బెంగళూరు, విశాఖపట్నం, కడప, గుంటూరు తదితర సుదూర ప్రాంతాల నుండి వచ్చి ఆయనను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సెమ్సీ చైర్మన్, తల్లిదండ్రులూ వచ్చి మాస్టారు ఘనంగా సన్మానించారు. ఈ గ్రామంలోనే సుదీర్ఘ కాలం పని చేసి, వారి ఉన్నత విద్యకు తోడ్పడినందుకు పూర్వ విద్యార్థులు విచ్చేసి వారి అనుభవాలను పంచుకుని ధన్యవాదాలు తెలిపారు. ఉన్నత విద్యావంతులైన కుటుంబసభ్యులు, బంధుమిత్రులు హాజరై ప్రేమాభిమానాలు పంచుకున్నారు. బీటీయే, యస్టీయూ, యూటీఎఫ్ ఇతర సంఘం బాధ్యులు విచ్చేసి అభినందనలు తెలిపారు.అందరూ ఘనంగా ప్రభాకరరావు దంపతులను సన్మానించారు. అనంతరం ఉలవపాడులో ప్రభాకరరావు దంపతులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమం ముగిశాక పాఠశాల సిబ్బందితో పాటు బీటీయే నాయకులూ, బంధువులూ వారి ఇంటి వరకూ వచ్చి వీడ్కోలు పలికారు.

## ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 1)**



మండలకేంద్రమైన ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం నెల్లూరు జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి. వరప్రసాదరావు ఆకస్మిక తనిఖీ చేశారు. కాలేజీ ప్రిన్సిపల్, సిబ్బంది మరియు విద్యార్థులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని బాగా చదవాలని, ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ శాతం పెంచి కళాశాలలను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వడ్డించి రుచి చూశారు. అన్ని తరగతి గదులను పర్యవేక్షించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎంపీ మాగుంట




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)**

ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో శుక్రవారం రూ.48,92,761 విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 45 మందికి ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సిఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 7న బిజెపి సమావేశం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)**

బిజెపి ఒంగోలు జిల్లా పార్టీ కార్యాలయంలో ఈ నెల 7 వ తేదీన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ రాష్ట్ర పర్యటనలో భాగముగా ఒంగోలు అసెంబ్లీ పరిధిలో కార్యాచరణను చర్చించుటకై బిజెపి ఒంగోలు అసెంబ్లీ ఇంచార్జి వైసీ యోగయ్య యాదవ్ అధ్యక్షతన ఒంగోలు నియోజక వర్గబిజెపి నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించటం జరిగింది. ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు పాల్గొని ప్రసంగిస్తూ ఈ నెల 7 వ తేదీన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ రాష్ట్ర పర్యటనలో భాగముగా ఒంగోలు వస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త పట్టుదలగా పని చేసి జయప్రదం చేయాలని పిలుపునిస్తూ ప్రోగ్రామ్ షెడ్యూల్ త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఈ సభకు అధ్యక్షత వహించిన బిజెపి ఒంగోలు అసెంబ్లీ ఇంచార్జి యోగ య్య యాదవ్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఒంగోలు రాక సందర్భంగా ఒంగోలులో జరిగే కార్యక్రమాన్ని పార్టీయే ప్రాణంగా క్రమశిక్షణ కలిగిన దేశం కోసం ధర్మం కోసం నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తూప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేసి మాధవ్ జిల్లా పర్యటనను విజయవంతం చేస్తారనే నమ్మకమువిస్వాసము నాకు ఉన్నదని తెలిపారు. ఈ రోజు దేశములోని ప్రతి గ్రామములో ప్రతి గడపకు బిజెపి అంటే ఏమిటి బిజెపి సిద్ధాంతాలు తెలుకోవాలనే తాపత్రయం ప్రతి ఒక్కరిలో వచ్చిందని ఈ రోజు దేశంలో ఉన్న 146 కోట్ల మంది ప్రజలు సురక్షితముగా ఉండాలంటే నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఒక్క బిజెపి వలనే సాధ్యమని ప్రతఒక్కరూ నమ్ముతున్నారన్నారు. ఈ రోజు ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయంటే మోడీ పరిపాలనా దక్షతే కారణమన్నారు. కావున ఒంగోలు అసెంబ్లీ పరిధిలో మన బిజెపి కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి వందలాది మందిని సమీకరించి 7వ తేదీ జరుగు మాధవ్ పాల్గొను సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాకినేని అమరసింహ, రాయపాటి అజయ్, ఈ సీతారామయ్య, రమాదేవి, అపర్ణ, కాటా రాధకృష్ణమూర్తి, అనిల్, కావూరి వాసు, రాజేశ్ వర్మ, తిరుమల, రాజశేఖర్, గుర్రం సత్యనారాయణ, గుర్రం రంగనాథ్, కఠారి సుధాకర్ యాదవ్, కిలారీ రవి యాదవ్, దండు శ్రీనివాసరావు, లక్ష్మణ్, ఎల్లమంద హరికృష్ణ, నాయక్, శ్రీనివాసరావు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం అమెరికా పర్యటన ముగించుకొని ఇండియాకు వచ్చిన యోగయ్య యాదవ్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తూ పలువురు బిజెపి కార్యకర్తలు, నాయకులు సన్మానించారు.



# ప్రజలకు సంక్షేమ అందించడంలో దేశంలోనే ప్రథమ స్థానంలో ఆంధ్రప్రదేశ్

## నియోజకవర్గంలో కొత్తగా 714 వితంతు పెన్షన్లు. మంజూరు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఆగస్టు 1)

భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. లింగసముద్రం మండలం లో శుక్రవారం ఉదయం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా కొత్తగా 714 వితంతు పెన్షన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో భర్త పెన్షన్ తీసుకుంటూ చనిపోయిన తరువాత భార్యలకు ఇచ్చే వితంతువు పెన్షన్ లకు కూడా ఇవ్వలేదని, కానీ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సారథ్యంలోని ప్రభుత్వం వచ్చాక భర్త చనిపోయిన నెలరోజుల లోపే తిరిగి పెన్షన్ అందిస్తున్నామని చెప్పుకోవడానికి ఎంతో గర్వంగా ఉందని ఎమ్మెల్యే తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఏ హామీని పూర్తిగా అమలు చేయలేదని కానీ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన సూపర్ సిక్స్ హామీలలో 90 శాతం హామీలను నెరవేర్చామని ఎమ్మెల్యే గారు తెలియజేశారు. గత ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన వెంబటే వృద్ధులకు 3వేల రూపాయల పెన్షన్ ఇస్తానని చెప్పి మాట తప్పిన జగన్మోహన్ రెడ్డి సంవత్సరానికి ?250 మాత్రమే పెంచి 5 సంవత్సరాలలో పెన్షన్ 3వేల రూపాయలు చేశారని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంబటే వృద్ధులకు వితంతువులకు 4వేలు, వికలాంగులకు 6వేలు, శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలను అందించడం జరుగుతుందని తెలియజేశారు. గత ఐదేళ్లలో చేసిన విధ్వంసం సరిపోదన్నట్టుగా, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు జగన్మోహన్ రెడ్డి పరామర్శల పేరుతో యాత్రలు చేస్తున్నారని, అక్రమాలు చేసి కోట్ల రూపాయల సంపాదించుకుని జైలులో ఉన్న నేతలకు పరామర్శలు, ఆడవారిపై అసభ్యకరంగా మాట్లాడిన నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని జగన్ పరామర్శించాడు అంటే మహిళలకు వైసీపీ ఇచ్చే గౌరవం ఏంటో తెలుస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు. రేపు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రైతులకు సూపర్ సిక్స్ హామీలలో భాగంగా అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్ పార్టీ నాయకులు అడపా రంగయ్య, వంకాయలపాటి మాల్యాద్రి, అడపా నరసయ్య, దేవకి సుబ్రహ్మణ్యం, అర్థాకుల సత్యం, పూరిమెట్ల బాలకోటయ్య, చిరుతోటి బాలకోటయ్య, బింకం శేషయ్య కిలారి రమణయ్య, కొట్టే శేషాద్రి నాయుడు, బొచ్చు మాల్యాద్రి, చెంబేటి రమేష్, జంపాల శివ, అంబవరపు వెంకట రాములు, ఏలిపాటి శ్రీనివాసులు, వంకాయలపాటి మాల్యాద్రి, సోంపల్లి మనోహర్, బోయిళ్ళ కొండపనాయుడు, బ్రహ్మారెడ్డి, ఉన్నం వీరాస్వామి, మాలకొండయ్య, గొర్రెపాటి సాంబయ్య, నాయిబ్ రసూల్, పల్లపోతు వెంగళరావు, మద్దెల రామారావు, కిలారి కొండయ్య, పొంకం బ్రహ్మయ్య గొల్లపల్లి వెంకటేశ్వర్లు, బోడి సురేష్, రవిబాబు, జనసేన నాయకులు కొణిదెల శీను అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

---

## మహిళా రైతులకు అండగా ఉంటాం

### వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 1)

మండలంలోని కరేడు పంచాయతీ రామకృష్ణాపురం గ్రామంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా జరిగిన ఘర్షణలో జైలుకు వెళ్లి బెయిల్ పై వచ్చిన కరేడు ఎస్టి మహిళా రైతులైన మానికల శిరీషా,మానికల సుజాత, లలిత లను శుక్రవారం రామకృష్ణాపురంలో మాజీ ఎమ్మెల్యే, కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ వారి స్వగృహం నందు కలిసి మీకు మేము, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,అధినేత జగన్ అన్న అండగా ఉంటామని భరోసా ఇచ్చారు .రైతుల మనోభావాలకు వ్యతిరేకంగా భూమి సేకరించడం కూటమి ప్రభుత్వానికి మంచిది కాదని , భూసేకరణకు వ్యతిరేకంగా మీరు చేస్తున్న పోరాటానికి అండగా ఉంటామని తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్స్ ప్రదానం

### ఉత్తమ ఎన్ఎస్ఎస్ అవార్డుకు ఎంపికైనా ఎస్ఎస్ఎన్ విద్యార్థులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)

ఒంగోలు పట్టణంలోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా సంస్థ కార్యక్రలాలలో వాలంటీర్లకు శుక్రవారం పాల్గొన్నారు. సర్టిఫికెట్స్ అందజేసి, మరియు మై భారత్ పోర్టల్ ట్రైనింగ్ ప్రోగాం జరిగినట్టు కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపాల్ .వై. సత్యన్నారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రములో ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా భావంతో ముందుకు సాగే యువతే దేశ భవిష్యత్తుకు దిక్సూచి అవుతారు అని అభిప్రాయ పెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రకేసరి విశ్వ విద్యా లయము ఎన్ఎస్ఎస్ ప్రోగాం కో ఆర్డినేటర్ హర్ష ప్రితం హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సేవా దృక్పథాన్ని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుటలో ఎన్ఎస్ఎస్ లాంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఉత్తమ వాలంటీర్ల అవార్డుకు ఎంపికైన వారికి సర్టిఫికెట్స్ అంద జేశారు. డబ్యూఎస్-ఎస్ సేవా కార్యక్రమాలలో వారి కృషి, సేవా నిబద్ధతను ప్రధానంగా పరిగణించి ఎం.రామల్,డి. చంద్రమాదవ్, కె. గాయత్రి, కె.సుజాతలకు ఈ గౌరవాన్ని అందించినట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జె. రాజేంద్ర బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారాలు. కె.రాజేంద్రబాబు, నీలిమ, రవితేజ, నిరూప, వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖరరెడ్డి ఆధ్యాపకులు, జోసప్, పార్థసారథి, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మండ్రూస్ అకాడమీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఆగస్టు 1)

మండ్రూస్ అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్ మొదటి సంవత్సరం జేఈఈ మెయిన్స్, నీట్, పరీక్షలకు ప్రిపేర్ అయ్యే వారికి మండ్రూస్ అకాడమీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణంలోని స్థానిక సిద్ధార్థ జూనియర్ కాలేజీ విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కాలేజీ డైరెక్టర్ గోలమారి శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ రవి, అకాడమీ నిర్వాహకులు కె వేణు బాబు పాంప్లెట్ను ఆవిష్కరించారు. అకాడమీ వారు మాట్లాడుతూ ఈ పరీక్షలలో ప్రథమ బహుమతిగా రూ.10వేలు అందజేస్తామని, మొదటి పది మందికి కన్సోలేషన్ బహుమతులు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున అందజేయడం జరుగుతుంది. ముందుగా పరీక్షలో హాజరయ్యే విద్యార్థులు 22.08.2025 లోపు రూ.150లు చెల్లించి మొబైల్లోనే ఒలంపియాడ్ ఆప్షన్లోకి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా మొబైల్లో ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని, ఈ పరీక్ష మొబైల్ ద్వారానే నిర్వహిస్తారని తెలియజేశారు.

## అన్ని ప్రభుత్వ వైద్యశాలలో తల్లి పాల వారోత్సవాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాదికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కమలశ్రీ ఆధ్వర్యంలో జిల్లాలోని వారం రోజులపాటు జిల్లాలోని అన్నీ ప్రభుత్వ వైద్యశాలలో తల్లి పాల వారోత్సవాలను నిర్వహించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. ఆగస్టు 1న ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను సైతం నిర్వహిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే ఈ వారోత్స వాలు 1992 నుంచి ప్రారంభమయ్యాయి. తల్లిపాల వలనకలిగే ప్రయోజనాలు తల్లిపాలు శిశువుకు సంపూర్ణమైన సంతు లిత ఆహారం అందిస్తాయి. అలాగే ఐడీసీఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సెంటర్లలోనూ బాలింతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. కాన్పు తర్వాత మొదటి రెండు, మూడు రోజుల్లో వచ్చే ముర్రు పాలు చాలా ముఖ్యమైనవని, భావి ఆరోగ్యా నికి తొలి బీజం వేసేవి తల్లిపాలు అని వైద్యులు చెబుతున్నారు. ఇవి ఒకరకంగా తొలి టీకాలాంటివి. ఇందులో ఉండే ఇమ్యూనోగ్లోబు లిన్లు బిడ్డ రోగ నిరోధకశక్తి పెంపొందిస్తాయి. శిశువు ఇన్ఫెక్షన్ల బారినపడకుండా కాపాడ తాయి. కాన్పు తర్వాత ఐదారు రోజులకు పాలు కాస్త పలుచబడినప్పటికీ వాటిలో కొవ్వు లాక్టోజ్ బాగా ఉండటం వలన ఆవి బిడ్డకు మరింత శక్తినిస్తాయి. . బిడ్డకు అమ్మపాలకు మించిన ఔషధం లేదని, పండంటి బిడ్డ కోసం తల్లిపాలే శ్రేయస్కరం. ఇటీవలకాలంలో కొందరు మహిళలు అందం, శరీర అకృతి తగ్గుతుందని పిల్లలకు పాలివ్వడం మానేసి బాటిల్ పీడింగ్ ద్వారా ఇవ్వడం పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివని నాణ్యమైన ప్రొటీన్లు, ఒమేగా 368 బిడ్డ మెదడు వికాసానికి తోడ్పాటు అందిస్తాయి. బిడ్డ పుట్టిన మొదటి అరగంటలోపు తల్లు లకు వచ్చే ముర్రుపాలు మరింత శ్రేష్ఠం వ్యాధులు రాకుండా ముర్రుపాలు బిడ్డను జీవితంతం కాపాడతాయి. తల్లిపాటు శిశువు పేగులను శుభ్రం చేసి, సుఖ మల విసర్జనకు తోడ్పడతాయి. కలెక్టర్ చొరవతో కంగారూ మదర్ కేర్' సెంటర్ తల్లి, బిడ్డ ఆరోగ్య సంరక్షణ కోసం, తక్కువ బరువుతో పుట్టిన పిల్లలు, నెలలు నిండకుండానే జన్మించిన చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, తల్లి స్పర్శతో మరింత ఎదుగుదల, పుట్టినప్పటి నుంచే తల్లితో అనుబంధాన్ని పెంచే వినూత్న మైన విధానానికి కలెక్టర్ తమీమ్ అన్సారియా దృష్టి సారించారు. ఒంగోలు జీజీహెచ్, కనిగి రిలో కంగారు మదర్ కేర్' సెంటర్ల ఏర్పాటు చేయించారు. బిడ్డ పుట్టగానే పాలు తప్ప మూడు నాలుగు రోజుల వరకు తేనె నాకించడం, పంచ దార కలిపి ఇవ్వడం, గ్లూకోస్ వంటివి చేయకూడదు పుట్టిన బిడ్డకు తల్లి ఆరు నెలల వరకు రోజూ 8 నుంచి 10 సార్లు పాలు ఇవ్వాలి తల్లికి, శిశువుకు జ్వరం వచ్చినపుడు, టీకాలు వేసినపుడు కూడా తల్లి పాలు ఇవ్వ వచ్చు. తల్లిపాలు రోగ నిరోధక శక్తిని పెంచడమే. కాకుండా బిడ్డకు సమతుల్యమైన పోషకాహార పదార్థాలను అందజేస్తాయి. బిడ్డలను సంరక్షించుకునే విధానమే ఆ కంగారు మదర్ కేర్ సెంటర్. తల్లి కూడా తన చాతికి హత్తుకునేలా చిన్నారిని పడుకోబెడ తారు. ఈ మధ్య కాలంలో బాగా ప్రాచుర్యం. పొందిన కంగారు మదర్ కేర్ ద్వారా తల్లి, బిడ్డ చర్మ స్పర్శను పుట్టినప్పటి నుంచే తెలియజేయ డంతోపాటు, తక్కువ బరువుతో పుట్టిన పిల్లలు, నెలల నిండకుండానే జన్మించిన చిన్నారులను ఇంక్యుబేటర్లో పెడుతుంటారు. ఈ నూతన విధానంతో పిల్లల శరీరం వెచ్చగా ఉంచటంతో పాటు, వారిలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కంగారూ కేర్ వల్ల తల్లి పాలు కూడా పెరుగు తాయని వైద్య నిపుణులు వెల్లడిస్తున్నారు.

## పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు కరువు యర్రగొండపాలెం మండల సర్పంచులు ధ్వజం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఆగస్టు 1)

2024-2025 వ ఆర్థిక సంవత్సరమునకు గాను కేంద్ర ప్రభుత్వం 2 వ విడతగా 1129.00 కోట్ల రూపాయలను స్థానిక సంస్థలకు మంజూరు చేసి సుమారు 7 నెలలు పూర్తి కావస్తున్నా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీలకు జమ చేయలేదు.కానీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా సంక్షేమ పథకాలకు వినియోగించుకోని కాలయాపన చేయడం వలన పంచాయితీలు అభివృద్ధి పనులు చేసుకోలేక వెనుకబడి పోతున్నాయి. సకాలంలో పంచాయితీలకు నిధులను మంజూరు చేయకపోవడం వలన మౌలిక వసతులు అయిన త్రాగు నీరు, పారిశుధ్యం నిర్వహణకు సర్పంచులు తమ స్వంత ఖర్చుతో పనులు చేసి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు.కావున ప్రభుత్వం స్పందించి 15 వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేసి పంచాయతీల అభివృద్ధి కి తోడ్పడవలసినదిగా యర్రగొండపాలెం సర్పంచుల సంఘం అధ్యక్షులు మొగుళ్లపల్లి సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, యర్రగొండపాలెం సర్పంచ్ రామావత్ అరుణ బాయి, మిల్లంపల్లి సర్పంచ్ ఏకుల జయమ్మ, గురిజేపల్లి సర్పంచ్ పల్లెపోగు జ్యోతి, గోలవిడిపి సర్పంచ్ పోలేబోయిన పద్మ, నాయుడు పాలెం సర్పంచ్ ఆవుల నారయనమ్మ, చాపలమడుగు సర్పంచ్ తమ్మినేని సత్యనారాయణరెడ్డి కోరారు.

## తృతీయ సోపాన్ పరీక్ష ప్రారంభోత్సవం కేంద్రీయ విద్యాలయ రాజంపల్లి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 1)

కేంద్రీయ విద్యాలయ రాజంపల్లి ప్రాంగణంలో 2025, ఆగస్టు 1వ తేదీన తృతీయ సోపాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణా శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా, ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరం నాలుగు రోజుల పాటు (ఆగస్టు 1 నుండి 4వ తేదీ వరకు) జరగనుంది. శిబిరంలో వివిధ పాఠశాలల నుండి వచ్చిన స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షెహదిత్ వెంకట త్రివినాగ్ గారు (సబ్ కలెక్టర్), మరియు గౌరవ అతిథిగా శ్రీ బిఅన్నపురెడ్డి శంకర్ రెడ్డి(మెడికల్ ఆఫీసర్ చెట్ల మెట్ల) , బ్రహ్మానంద రెడ్డి ప్రిన్సిపాల్ జేఎన్వి ప్రకాశం హాజరై, స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులను ఉత్సాహపరిచారు. కార్యక్రమానికి ఆతిథ్యమిచ్చిన స్కౌట్స్ మాస్టర్/గైడ్స్ కాప్టెన్ షెహదిత్ వెంకట త్రివినాగ్బి , పాఠశాల ప్రిన్సిపాల్ కర్తార్ సింగ్ గుజ్జర్ , ఇతర ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమం దీపప్రజ్వలన కార్యక్రమం అనంతరం బి ఆర్ వి కే స్వామి ఎల్ ఓ సి ఆధ్వర్యంలో ప్రామాణిక ప్రతిజ్ఞలతో కార్యక్రమానికి ఉత్సాహాన్ని పంచారు. ప్రధాన అతిథి ప్రసంగంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యొక్క ప్రాముఖ్యత, నైతిక విలువలు, సేవాభావం, క్రమశిక్షణ మరియు దేశభక్తిపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే నాయకత్వ లక్షణాలు, సామూహిక జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలన్న సందేశాన్ని ఇచ్చారు. ఈ శిబిరంలో విద్యార్థులకు పలు అంశాల్లో పరీక్ష నిర్వహించబడుతుంది. తొలి చికిత్స నైతిక విలువలు, నిబంధనలు, శారీరక కసరత్తులు, పాటలు ,గేమ్స్ క్యాంప్ ఫైర్ కార్యాచరణ, సమూహ చర్చలు, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు, శిబిరం ద్వారా విద్యార్థుల్లో జాతీయ చైతన్యం, సేవా మనోభావం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించబడతాయని ఆశిస్తున్నాము. కార్యక్రమం ముగింపులో ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. వారంతా శిబిర విజయం కోసం కృషిచేసే టీమ్కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## మద్దిశెట్టి శ్రీధర్ను కలిసిన జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)



ఒంగోలు ఫేస్ విద్యాసంస్థల చైర్మన్ మద్దిశెట్టి శ్రీధర్ని ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ శుక్రవారం ఆయన కాలేజీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఎంఈవో1లను ఉమ్మడి సీనియారిటీ ప్రాతిపదిన నియమించాలి

## ఆపస్, పీఆర్‌టీయు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)
మండల విద్యాశాఖ అధికారులుగా ప్రభుత్వ మేనేజ్మెంట్ స్కూలు అసిస్టెంట్లను నియమించడం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడం ఉమ్మడి సీనియారిటీ ద్వారా మాత్రమే నియమించడం గురించి జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆపస్, పీఆర్‌టీయు సంఘాల ప్రాతినిధ్యం చేశారని ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సంఘటనా కార్యదర్శి సిహెచ్. శ్రావణ కుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న మండల విద్యాశాఖ అధికారి, (ఎంఈవో1) పోస్టులను కేవలం ప్రభుత్వ మేనేజ్మెంట్ స్కూల్ అసిస్టెంట్లను ఎఫ్ఏసిలుగా నియమించడం జరిగింది. ప్రభుత్వ మరియు పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు కు అనుగుణంగా భర్తీ చేయాలని ఉపాధ్యాయ సంఘాలు విన్నవిస్తున్నప్పటికీ అధికారులు ఏకపక్షంగా ఎంఈవో1 లుగా సర్వీసులో సీనియారిటీ కలిగిన పంచాయితీ రాజ్ ప్రధానోపాధ్యాయులను పరిగణనలోని కి తీసుకోకుండా కేవలం ప్రభుత్వ పాఠశాల స్కూల్ అసిస్టెంట్లను నియమించడం సమంజసం కాదని. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆపస్, పీఆర్‌టీయు సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి పాఠశాలల్లో చాక్ డౌన్ చేపట్టి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలుకు ప్రయత్నిస్తున్న తరుణంలో అధికారులు ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలుకు విఘాతం కలిగిస్తూ ఒకే డీఎస్సీ ద్వారా ఎంపికై కేవలం ప్రభుత్వ పాఠశాలలో చేరిన స్కూల్ అసిస్టెంట్లను మాత్రమే మండల విద్యాధికారులు 1 గా నియమించడం ఏమాత్రం సరికాదు సర్వీసులో సీనియర్ అయినప్పటికీ పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. పంచాయతీరాజ్ ఉపాధ్యాయులను తీవ్ర అసంతృప్తికి గురి చేయుచున్నది. ఒకే డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు కామన్ సీనియారిటీ ప్రాతిపదికన మండల విద్యాధికారులుగా నియామకాలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి గౌరవ జిల్లా విద్యాశాఖాధికారి ప్రకాశం జిల్లా గారి ద్వారా విజ్ఞాపన సమర్పించారు. ఈ ఈ కార్యక్రమంలో ఆపస్ జిల్లా అధ్యక్షులు కే. మల్లికార్జున్ రావు, ,జిల్లా ప్రధాన కార్యదర్శి టి. దిలీప్ చక్రవర్తి, పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులు ఎన్.అంజి రెడ్డి, ఆపస్ జిల్లా బాధ్యులు వి .చంద్రశేఖర్,కే. నరసింహ, బీవీఎస్ గుణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ ఫలితాలలో మెరిసిన విద్యార్థులు శ్రమి ఆయుధం, కృషి పట్టుదల

### విజయానికి కులం, మతం, ప్రాంతం ఉండదు
### విజయమే అన్నిటిని తెచ్చి పెడుతుంది
### కానిస్టేబుల్ ఫలితాలలో మెరిసిన మీర్జెపేట, బద్వీడు విద్యార్థులు





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 1)
తర్లుపాడు మండలం మీర్జెపేట గ్రామానికి చెందిన కొలిపెర. శరభ లింగం, వీరమ్మ దంపతుల కుమారుడు బ్రహ్మయ్య అనే విద్యార్థి ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్యూర్ మెంట్ లో శుక్రవారం వెలుబడిన ఫలితాలలో ప్రకాశం జిల్లా స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించారు. అదేవిధంగా పెద్దారవీడు మండలం బద్వీడు గ్రామానికి చెందిన బద్వీటి గురు రాఘవేంద్ర కష్టపడి చదివితే సంకల్పం గట్టిదైతే విజయానికి కులం, మతం ప్రాంతం అని ఉండదని ఈ విద్యార్థులు నిరూపించారు. పేద కుటుంబానికి చెందిన ఇతను నిరంతరము శ్రమణి ఆయుధంగా నమ్ముకొని కృషిచేసి నేడు కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయ్యాడని గ్రామస్తులు చెబుతున్నారు.

# కూటమి పాలనలో పేదలకు సంక్షేమ పథకాలు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 1)
కరోల గ్రామంలో యర్రగొండపాలెం టీడిపి ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన శుక్రవారం పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీటిసంఘ ప్రెసిడెంట్ చిమట గాలేయ్య, గ్రామ నాయకులు పాల అంకయ్య చిమట పెద్ద పేరయ్య, దానియేలు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బ్లాక్ బెల్ట్ విజేతకు అభినందన



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 1)
ఇటీవల ఒంగోలు లో జరిగిన కరాటే పోటీలలో పొదిలికి చెందిన షేక్ సుమయ ఫాతిమా బ్లాక్ బెల్ట్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా రాజు క్లినిక్ నందు జరిగిన అభినందన సభలో పీఎంపీ డాక్టర్ కటారి భరత్ చంద్ర కరాటే విద్యార్థిని సన్మానించి రెండు వేల రూపాయలు పారితోషికము అందజేశారు. బాలికలు తప్పనిసరిగా కరాటే నేర్చుకోవాలని ఈ విధంగా సుమయ ఫాతిమా చిన్ననాటి నుండి శ్రమించి కృషిచేసి బ్లాక్ బెల్ట్ సాధించటం అభినందనీయమని కరాటే నేర్చుకొనుటకు ప్రోత్సహించిన తల్లిదండ్రులను బాజీ గారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ అభినంద సభలో కరాటే మాస్టర్ చినరాజు టిడిపి నాయకులు షేక్ మస్తాన్, ఈసంపల్లి కాసింపిరా, మేకల పవన్ పాల్గొన్నారు.

# సంక్షేమ బోర్డు పునరుద్ధరణ కోసం పోరాడాలి



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 1)
సంక్షేమ బోర్డు పునరుద్ధరణ కోసం పోరాడాలని భవనిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎస్ కే పీరా పిలుపునిచ్చారు. శుక్రవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో భవనిర్మాణ కార్మిక సంఘం సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ బోర్డు వలన కార్మికులందరికీ చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు. కార్యదర్శి అన్వర్ భాష నాయకులు ఆవుల యోగ మాట్లాడుతూ యూనియన్ ను అభివృద్ధి పథంలో నడపాలని వారు కోరారు. యూనియన్ లో ఎవరైనా తప్పు చేస్తే కఠినమైన నిర్ణయాలు తీసుకోబడును అని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పిచ్చిరెడ్డి, సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# సలనూతల శివాలయంలో ప్రత్యేక పూజలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 1)



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తుందని, వారందరూ అగ్నిపునీతులుగా బయటకు వచ్చి ప్రజా సేవకు అంకితమవుతారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సలనూతల గ్రామంలో మాజీ సర్పంచ్ అన్నపురెడ్డి వెంకటేశ్వరరెడ్డి అలియాస్ చిన్నపరెడ్డి అధ్వర్యంలో సలనూతల రామలింగేశ్వరస్వామి శివాలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి మధు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, అన్నా రాంబాబుకు అంతా మంచి జరగాలని వారి పేరున ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం వెలుపల ముఖ్య అతిధిగా పాల్గొన్న వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఇన్చార్జ్ చెవిరెడ్డి భాస్కరరెడ్డితో పాటు ఇతర పార్టీ నాయకులు అక్రమ కేసుల నుంచి అగ్నిపునీతులుగా బయటపడాలని, అన్నా రాంబాబు పుట్టిన రోజును పురస్కరించుకుని.. పార్టీ అభివృద్ధి చెందాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు చెప్పారు.



వర్షాలు సకాలంలో కురిసి రైతులు, రైతు కూలీలతో పాటు ఇతర ప్రజానీకం అందరూ చల్లగా ఉండాలని కోరుకుంటూ గంగమ్మ తల్లి ఆలయంలో కూడా పూజలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సానికొమ్ము వెంకట సుబ్బారెడ్డి. ముక్కు వెంకటేశ్వరరెడ్డి, మువ్వా అనంతరెడ్డి, బత్తుల చిన్న శ్రీను, మువ్వా వెంకటేశ్వరరెడ్డి(పెద్దోడు), మువ్వా వెంకటేశ్వరరెడ్డి, శ్యామల లక్ష్మిరెడ్డి, పిక్కిలి పెద కాశయ్య, దేవిరెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అన్నా రాంబాబుకి జన్మదిన శుభాకాంక్షలు

### తెలిపిన ఎంపిటీసి రఫీ

(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 1)
గిద్దలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత మార్కాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబుని తిరుమల వెళ్ళు మార్గమధ్యలో కలిసిన కంభం మంల ఎంపిటిసి 2 సభ్యులు ఎస్ ఎం డి రఫి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈయనతో పాటు ఈదా సుమన్, డేవిడ్, చంటి, జానీలు తదితరులు అన్నా రాంబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పెన్షన్ పంపిణీ

(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, ఆగస్టు 1)
మద్దిపాడు మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్టీఆర్ సామాజిక భద్రత భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొన్ని పెన్షన్ లబ్ధిదారులకు రూ.4000 వేలను అందచేసి అనంతరం స్వచ్ఛ ఆంధ్ర కింద ఇనమనమేల్లూరు, దొడ్డవరప్పాడు,పెద్ద కొత్తపల్లి, గుండ్లపల్లి గ్రామ పంచాయతీలకు మంజూరైనా ట్రాక్టర్ లను ప్రారంభించి, ట్రాక్టర్ లు అందజేశారు సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్ కుమార్ తో మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు పోతినేని శ్రీనివాసరావు (పి.యస్.ఆర్) పాల్గొన్నారు. వారితో పాటు మండల నాయకులు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ జ్యోతి, ఆదిలక్ష్మి,మండల అధ్యక్షులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, అడక స్వాములు ,నియోజకవర్గ సలహాదారులు మండవ జయంత్ బాబు,సెక్రటరీ మందపల్లి శ్రీనివాసరావు, గట్టినేని అయ్యన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు కడియాల రఘు బాబు, ముచ్చు సుబ్బారావు, సర్పంచ్ కాకి శైలజ, సర్పంచ్ మండవ శివానందరావు, సుద్దపల్లి అనిల్, గోరంట్ల చిరంజీవి, పోకూరి శ్రీను, అన్నమనేని సుబ్బారావు, బీజేపీ రమణ, వద్దెంపూడి శ్రీనివాసరావు, చింతల శ్రీనివాసరావు, దేవభక్తిని ప్రసాద్, గద్దం రవి, మొనపాటి రామకృష్ణ , వేల్పుల శ్రీనివాసరావు, మోపర్తి లాల్, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.









# పింఛన్ మంజూరు చేయించిన ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఆగస్టు 1)
భర్తలు చనిపోయి మూడేళ్ళ అవుతున్న గత ప్రభుత్వం పింఛన్లు పట్టించుకున్న దాఖలాలు లేవు. అలాంటి వారి ఇబ్బందులు తెలుసుకొన్న ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తెలియజేసి వారిని గుర్తించి ఎన్నో పింఛన్లు మంజూరు చేశారు. తంగిరాల పల్లి పెద్దారవీడు మండలం తంగిరాలపల్లి పంచాయతీ , తమ్మడపల్లె గ్రామంలో ఆరు నూతన వితంతు పింఛన్లు పంపిణీ చేసిన ఐటీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నక్క శ్రీను, బిసి సెల్ మీడియా కోఆర్డినేటర్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు తోకల ఎల్లయ్య సచివాలయం పిఎస్ రాగాల శివయ్య పాల్గొన్నారు.

# పెద్ద పట్టపుపాలెం గ్రామంలో కొత్త పెన్షన్ల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 1)
మండల పరిధిలోని పెద్ద పట్టపాలెం గ్రామంలో శు క్రవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు పెద్దపట్టపాలెం గ్రామ టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరుగురికి కొత్త పెన్షన్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి ఆవల వాసు, గ్రామ పార్టీ అధ్యక్షులు తూలిపి రమేష్, ఆవల రఘురామయ్య, పి. రామూర్తి, ఆవల సోమయ్య, యు. రాంబాబు, పుల్ల వెంకట్, అశోక్, వి. పోలయ్య, సిహెచ్. రమణయ్య, ఆవల జనార్ధన్, సురేష్ మరియు టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఆగస్టు 1)
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత అధ్యక్షతన నిర్వహించారు. సుజాత మాట్లాడుతూ పింఛన్ లబ్ధిదారు ఇంటికి వెళ్లి గౌరవప్రదంగా పంపిణీ చేస్తున్నారని ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వం పంపిన సందేహం వినిపిస్తూ చెప్పడం జరుగుతుందని తెలిపారు పింఛన్ పంపిణీ కార్యక్రమం 97% పూర్తి చేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు ,మండల టిడిపి నాయకులు కర్ణ కోటిరెడ్డి, కంటూ గోపి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) ద్వారా ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రత






(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఆగస్టు 1)
అన్నదాత సుఖీభవ కార్యక్రమం ప్రారంభోత్సవాన్నిపురస్కరించుకుని రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆగస్టు 2న దర్శి మండలం, తూర్పువీరాయపాలెం గ్రామానికి విచ్చేయుచున్న నేపథ్యంలో శుక్రవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీమ్ అన్సారియా, ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, అడిషనల్ ఎస్పీ కృష్ణరావు, ఆఫీసర్స్ కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్ఎల్) నిర్వహించి అన్ని భద్రతా ఏర్పాటులను స్వయంగా పరిశీలించారు. దీనిలో భాగంగా అధికారులు ముఖ్యమంత్రి హెలికాప్టరు దిగేందుకు హెలిప్యాడ్ ప్రాంతాన్ని, అక్కడ జరుగుతున్న భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. సీఎం కాన్వాయ్ కి సంబంధించిన రూట్ ను పరిశీలించారు. బందోబస్తు మరియు భద్రత ఏర్పాటులను సమీక్షించి అధికారులకు పలు సూచనలు తెలిపారు. ప్రజావేదిక జరుగు ప్రదేశంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, అధికారులు, ముఖ్య నాయకుల వాహనాలకు మరియు ఇతరుల వాహనాలకు పార్కింగు స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ గారు ఆదేశించారు. ముఖ్యమంత్రి గారు కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా, బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, ఒంగోలు డి.ఎస్.పి ఆర్. శ్రీనివాసరావు, మార్కాపురం డి.ఎస్.పి యు.నాగరాజు, కనిగిరి సాయి ఈశ్వర్ యశ్వంత్, డిఎస్పీ శివ పోతురాజు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్పీ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, దర్శి సీఐ రామారావు, త్రిపురాంతకం సీఐ అసాం, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## బాల కోటయ్య సంఘం, వాక గ్రామాల్లో కొత్త పెన్షన్ల పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 1)
మండలంలోని కరేడు పంచాయతీ వాక గ్రామం మరియు (బాలకోటయ్య సంఘంలో శుక్రవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు అలాగాయపాలెం టిడిపి నాయకులు సచివాలయం సిబ్బందితో కలసి కొత్త పెన్షన్ల



పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇలాంటి మంచి అభివృద్ధి కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం ఎన్నో చేయడం జరుగుతుందని టిడిపి నాయకులు కొనియాడారు.

## కొండపి సర్పంచ్, వార్డు మెంబర్లకు భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు




(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఆగస్టు 1)
కొండపి పంచాయతీ పరిధిలోని సర్పంచి ఎన్నికకు సంబంధించి 14 వార్డులకు గాను 39 మంది నామినేషన్ వేశారు. సర్పంచ్ పదవికి సంబంధించి 15 నామినేషన్‌లు దాఖలు చేశారు. ఆఖరి రోజు కావడంతో నామినేషన్లు భారీగా వచ్చాయని ఎలక్షన్ అధికారి రవిబాబు తెలిపారు.

## 27వ డివిజన్‌లో పెన్షన్‌ల పంపిణీ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)
ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు 27 డివిజన్‌లో డివిజన్ అధ్యక్షులు పప్పు శ్రీనివాసరావు ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద గర్భిణీ మహిళకు ఛైర్మన్ గఫార్ ఆర్థిక సహాయం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 1)
కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని శంఖవరం వద్ద ఉన్న గుడిసెలలో నివసిస్తున్న పాముల కుటుంబాలకు చెందిన ఒక మహిళ నిండు గర్భిణీ తో ఉండి అనారోగ్యం ఉన్నది. వారు పేదవారు కావడం వలన కనీసం ఖర్చులకు లేక ఆర్థిక ఇబ్బందులతో జీవనం గడుపుతున్నారు.ఆమె స్థానిక కమ్యూనిటీ హాస్పిటల్ నందు చికిత్స పొందుతుంది. శుక్రవారం డాక్టర్స్ మెరుగైన వైద్యం కొరకు ఒంగోలు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించుటకు సిద్ధం చేయగా వారి దగ్గర డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ కు ఎ ఎన్ ఎం శైలజ తెలియపరచగా వారు హాస్పిటల్ లో ఉన్న గర్భిణీ మహిళను సందర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితులను గమనించిన అనంతరం చైర్మన్ కొంత ఆర్థిక సహాయం చేసినారు.ఈ సందర్భంగా హాస్పిటల్ సూపరడెంట్ డాక్టర్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ గర్భధారణ సమయంలో వైద్యుడిని క్రమం తప్పకుండా సంప్రదించడం ముఖ్యమని అన్నారు. ఇది సమస్యలను ముందుగానే గుర్తించడానికి, నివారించడానికి సహాయపడుతుందని తెలిపారు.చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,గుడ్ హెల్ప్ పేదలకు చేస్తున్న సేవలు మరువలేనివి అని అన్నారు.వారి వెంట ఎ ఎన్ ఎం శైలజ, ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ సుమతి, గుడ్ హెల్ప్ రమేష్ బాబు,జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, ఆశా కార్యకర్త, తదితరులు ఉన్నారు.

## అన్నదాతకు ఇచ్చినట్లే ఎస్సీ, ఎస్టీలకు కూడా నిధులు మంజూరు చేయాలి

### దోలాయమానంలో ఉన్న మంత్రి డోలాకు సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి స్వేచ్ఛనివ్వాలి దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 1)
అన్నదాత సుఖీభవ పథకానికి కోట్లాది రూపాయలు ఇస్తున్నట్లే అపరకర్ణుడు ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ కూడా మంజూరు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ ఇటీవల తల్లికి వందనం పేరిట విద్యార్థిని, విద్యార్థుల తల్లులకు కోట్లాది రూపాయలు ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు మంజూరు చేశారన్నారు. ఎన్నికల మానిఫెస్టోలో చెప్పినట్లు తల్లికి వందనంతో పాటు అన్నదాత సుఖీభవ పథకానికి కూడా భూములున్న భూస్వాములకు శనివారం రోజు నిధుల విడుదల కార్యాక్రమానికి ప్రకాశం జిల్లాకు వస్తున్నారన్నారు. అలాగే ఆగష్టు 15 నుండి మహిళలకు రాష్ట్రమంతటా ఉచిత బస్సు పథకం అమలుకు రంగం సిద్ధం చేశారన్నారు. కానీ ఎస్సీ, ఎస్టీలకు ఎన్నికల మానిఫెస్టోలో చెప్పినట్లు 50 ఏళ్ళకే వృద్ధాప్య పెన్షన్ పథకం అమలు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాత్రం మరచిపోయారన్నారు.అలాగే తాము అధికారంలోకి వస్తే అగిపోయిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమల్లోకి తెచ్చి ఎస్సీ, ఎస్టీల జీవితాలను అభివృద్ధి చేస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కొరకు ఎం.డి.ఓ.లు మరియు మున్సిపల్ కార్పోరేషన్లు పంపవలసిన ఇయర్ మార్క్ ఫండ్స్ కూడా ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్లకు చేరడం లేదు. ఎస్సీ వర్గీకరణ ప్రాయోజిత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ కార్పోరేషన్ను మాల మాదిగ కార్పోరేషన్లగా చీల్చి ఛైర్మన్లను, డైరెక్టర్లును నియమించారే గానీ ఒక్క రూపాయి కూడా మాల, మాదిగ కార్పోరేషన్లకు ఇవ్వలేదన్నారు. 2024-25వ సంవత్సరానికి 341 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు ప్రచారం చేసి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. మరలా 2025-26వ సంవత్సరానికి ఇదే 341 కోట్లు సబ్సిడిగా చూపిస్తూ ఎస్సీ, ఎస్టీల ఋణల వయస్సు పరిమితి 50 సంవత్సరాలుగా నిర్ణయించి కాబూలివాల నిబంధనలతో ఆన్లైన్ ఆపివేసి కూటమి ప్రభుత్వం పంచపాండవులు - మంచంకోళ్ల కథ చెపుతుందన్నారు.

క్యాబినేట్ మీటింగ్ ముఖ్యమంత్రి అధ్యక్షతన నెలకు రెండు జరుపుతున్నారు కానీ 6 నెలలకు ఒక్కసారి ముఖ్యమంత్రి అధ్యక్షతన జరపవలసిన రాష్ట్ర స్థాయి ఎస్సీ, ఎస్టీ విజలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం ఇంత వరకు జరపలేదన్నారు. యధారాజ తథా అధికారులు అన్నట్లు జిల్లాల్లో కూడా జిల్లా కలెక్టర్లు ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటి సమావేశాలు 3 నెలలకు ఒక్కసారి జరపవలసియుండగా సంవత్సరం దాటినా ఎక్కడ కూడా జరగలేదన్నారు. దళితుల భూముల సమస్యలపై నక్సలైట్లతో ప్రభుత్వ చర్చలప్పుడు ప్రభుత్వం నియమించిన కోనేరు రంగరావు కమిటి జి.ఓ.ల అమలకు ప్రభుత్వం నియమించిన డిప్యూటి కలెక్టర్లు, తహశీల్దార్లు ఎ.సి. గదుల్లో విశ్రాంతి తీసుకుంటూ జీతాలు తీసుకుంటున్నారు అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఆమోదించి అమలు చేసిన జస్టిస్ పున్నయ్య కమీషన్ జి.ఓలకు పాతరేశారన్నారు. కోనేరు రంగరావు కమిటీ ,జస్టిస్ పున్నయ్య కమీషన్ జి.ఓ.లు కూడా కలెక్టరేట్ మరియు సాంఘిక సంక్షేమ శాఖలో కూడా కనిపించడం లేదన్నారు.

## ఊపిరితిత్తుల క్యాన్సర్ పై అవగాహన సదస్సు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 1)
ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయ ప్రాంగణంలో సి ఓ టి పి ఎ యాక్ట్ టాస్క్ ఫోర్స్ టీమ్,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు ఊపిరితిత్తుల క్యాన్సర్ నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పొగాకు, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండడం లాంటి జాగ్రత్తలు ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగం బారిన పడకుండా అడ్డుకుంటాయని అన్నారు.క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ఉండడం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడం లాంటి చర్యలతో క్యాన్సర్ లేని ప్రపంచాన్ని నిర్మించే ప్రయత్నాలు చేద్దామని తెలిపారు.మున్సిపాలిటీ కమిషనర్ పి. కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పని పూర్తయిన వెంటనే చేతులు కడుక్కోవడం తప్పనిసరని ఇంటికి వెళ్లిన వెంటనే శుభ్రంగా స్నానం చేయడం, సిగరెట్ లాంటి అలవాట్లకు దూరంగా ఉండటం, మంచి ఆహారం, వ్యాయామం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ ఊపిరితిత్తుల క్యాన్సర్ లక్షణాలు, చికిత్స మార్గాలు, జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎడిషనల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, శానిటేరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు,జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్,టాస్క్ ఫోర్స్ టీమ్, తదితరులు పాల్గొన్నారు.

## 9 మందికి స్పౌస్ పింఛన్లు పంపిణి చేసిన టీడీపీ నేతలు

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 1)
మండల కేంద్రమైన మర్రిపూడి పంచాయతీ పరిధిలో నూతనంగా వచ్చిన 9 మందికి స్పౌస్ పింఛన్లు లబ్ధిదారులకు స్థానిక సచివాలయంలో దగ్గర పంపిణి చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శి బీవీ నాయుడు,వీఆర్వో బడే సాహెబ్,టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరు నరసింహారావు,మాజీ వైస్ ఎంపీపీ గొంటు హనుమారెడ్డి,మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, జడ్పీహెచ్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఉప్పు సాయి, తెలుగుదేశంపార్టీ నాయకులు చేరెడ్డి సుబ్బారెడ్డి,కొనిదెన మోహన్ రావు,ఎర్ర రెడ్డి, సిహెచ్ బాల నరసయ్య, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.



## మన్నేటికోట గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 1)
కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం మన్నేటికోట ఎస్టీ కాలనీ, మన్నేటికోట కొత్తూరులో శుక్రవారం ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు గారి ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జి శ్రీ బుర్రా మధుసూదన్ యాదవ్ గారు పాల్గొని చంద్రబాబు మరియు కూటమి ప్రభుత్వం మోసపు హామీలు ఇచ్చి అవి నెరవేర్చకుండా ప్రజలను ఏవిదంగా మోసం చేసాడో గ్రామం లోని ప్రజలకు వివరించే క్రమంలో ఆయా గ్రామాలలోని మహిళలు నుండి బుర్రా మధుసూదన్ యాదవ్ గారికి విశేష స్పందన లభించింది ఈ కార్యక్రమం లో కందుకూరు నియోజకవర్గం మరియు ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామ నాయకులు కార్యకర్తలు ఉలవపాడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ నన్నం పోతురాజు రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ జాయింట్ సెక్రెటరీ వెలిచర్ల ధనకోటి రాష్ట్ర బూతు జాయింట్ సెక్రెటరీ జిగంగిరెడ్డి రాష్ట వైయస్సార్ టీచర్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు జాలిరెడ్డి నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షుడు యన్.చంద్రమౌళి గ్రీవెన్స్ అధ్యక్షుడు వై.నాగభూషణం ఎంప్లాయిస్ అండ్ పెన్షర్లు అధ్యక్షులు మర్లపాటి ఆదాం నియోజకవర్గ ఐటి వింగ్ అధ్యక్షులుఅమర్నాథ్ రెడ్డి యువజన అధ్యక్షుడు ఉలవపాడు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ జాయింట్ సెక్రెటరీ వెలిచర్ల ధనకోటి రాష్ట్ర బూతు జాయింట్ సెక్రెటరీ జి.గంగిరెడ్డి రాష్ట వైయస్సార్ టీచర్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు జాలి రెడ్డి నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షుడు యన్.చంద్రమౌళి గ్రీవెన్స్ అధ్యక్షుడు వై నాగభూషణం ఎంప్లాయిస్ అండ్ పెన్షర్లు అధ్యక్షులు మర్లపాటి ఆదాం నియోజకవర్గ ఐ టి వింగ్ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి యువజన అధ్యక్షులు యన్ నవీన్ యాదవ్ ఉలవపాడు మండల ఎస్టీ అధ్యక్షులు (యానాది కమ్యూనిటీ ) చేవూరి శ్రీనివాసమూర్తి ఎంపిటిసి సభ్యులు యస్ మాధవ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జిల్లా ఎస్.సి సెల్ జాయింట్ సెక్రెటరీ వెలిచెర్ల చంద్రశేఖర్ మాజీ సొసైటి అధ్యక్షులు జి కోటయ్య ఉలవపాడు సి హెచ్ సి మాజీ బోర్డ్ సభ్యులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య రవీంద్రారెడ్డి సీతారెడ్డి మండల పార్టీ సభ్యులు వేమూరి వెంకటేశ్వర్లు యం.సుబ్బారావు ఎ.వెంకటేశ్వర్లు పి. వినయ్ కుమార్ కె.కృష్ణారావు ఆర్ రత్నం వి.రమేష్ వర్మ ఎ. వెంకటేశ్వర్లు, యస్ సుధాకర్ కోటి రామాకృష్ణ ఎ.మధు వి సురేంద్ర రెడ్డి రవికుమార్ మనోహర్ సన్ని , సయ్యద్ రహ్మాన్ మండల మహిళా సభ్యులు సుందరమ్మ అనురాధ సీతా చౌదరి శ్యామలమ్మ స్థానిక పార్టీ నాయకులు యన్.శేఖర్ డెవిడ్ జి.శ్రీను.జి మాధవరాజు జి అజయ్ జి మాలకొండయ్య ఎ రమణయ్య ఎ.శ్రీనివాసయాదవ్ వెంకటేశ్వర్లు (ఫైనాన్స్) బి . సురేష్ జి నారయ్య జి.వెంకటెశ్వర్లు జి నారయ్య డి చిరంజీవి, కె హరి, ఎ శ్రీనివాసులు ఎ వంశీ హర్షకుమార్ సోషల్ మీడియా ఆలూరి మధు, ఇతర పార్టీ కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.